
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 11, అక్టోబర్ 2024 16 పేజీలు



## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల శంకుస్థాపనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి



జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

16లో..



# సద్దుల సంబురం...

- వెళ్ల రావమ్మా... గౌరమ్మ...
- చివరిరోజు ఆడిపాడి సందడి చేసిన ఆడపడుచులు
- ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు
- చెరువులు, వాగుల్లో నిమజ్జనాలు
- సందడిగా మారిన జిల్లా కేంద్రం

వివరాలు లోపలపేజీల్లో...

# ఖనిజ సంపదను మింగేస్తున్న అనకొండలు



2 లో..

- గుట్టలపై కన్నేస్తున్న అక్రమార్కులు
- బుగ్గిపాలు అవుతున్న పచ్చనికొండలు
- అనుమతులు లేని ఎక్స్‌పోజిల్
- అనుభవం లేని కార్మికులతో బ్లాస్టింగ్‌లు
- గాలిలో కలుస్తున్న నిండు ప్రాణాలు
- అడ్రస్సు లేని విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు
- పెద్దల నిర్వాకంతో అమాయక పేదలు బలి
- మామూళ్ళ రూపకంగా అధికారులకు కప్పం




భువనగిరి, ప్రభాతవార్త : గుట్టలపై అక్రమార్కులు కన్ను వేయడంతో పచ్చని కొండలు బుగ్గి పాలు అవుతున్నాయి. కోట్లాది రూపాయలు విలువు చేసే ఖనిజ సంపదను అనకొండల్లా మింగేస్తున్నా మైనింగ్ శాఖ కార్యాలయాల నుంచి అడుగు పెట్టలేని దుస్థితి నెలకొంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో బొమ్మలరామారం, పోచంపల్లి, చౌటుప్పల్, తదితర మండలాల్లో సుమారుగా 150 క్వారీలు కొనసాగుతున్నట్లు అదికారుల గణంకాలు వెల్లడిస్తున్నాయి. అనుమతులు లీజుదారులకు లేని ఎక్స్‌ఫోజల్ అనుమతులు ఇస్తూ సంబంధిత శాఖ అధికారులు చేతులు దులుపుకుంటుండడంతో అనేక అనుమానాలు తావిస్తున్నాయి.

పాత వర్సెస్ కొత్త లీడర్లు..!
నల్లగొండ కాంగ్రెస్‌లో రాజుకుంటున్న చిచ్చు..!!

# కాంగ్రెస్‌లో గుంపుల లొల్లి

ప్రభాతవార్త, నల్లగొండ : ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్‌లో కొత్త, పాత నేతల లొల్లి తెరపైకి వస్తోంది. ముఖ్యంగా 3 నియోజకవర్గాల్లో అసమ్మతి కుంపట్లు రాజకుంటున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. తమకు ప్రాధాన్యత ఉండటం లేదన్న భావనలో ద్వితీయ శ్రేణి నాయకులు ఉంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ముంగిట ఇలాంటి పరిణామాలు ఇబ్బంది కరంగా మారాయి. ఉమ్మడి నల్లగొడ జిల్లా కాంగ్రెస్‌లో గుంపుల లొల్లి మొదలైంది. స్థానిక సంస్థలు జరగాల్సి ఉన్న ఈ సమయంలో పార్టీ కేడర్‌లో ఏర్పడిన ఈ అభిప్రాయ బేధాలు జిల్లా నాయత్వాన్ని కొంత ఆందోళనకు గురిచేస్తున్నాయి. సుమారు పదేళ్లపాటు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ 2023 చివరలో తెలంగాణలో అధికారంలోకి వచ్చింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని పన్నెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకంగా 11 చోట్ల విజయం సాధించింది. కేవలం సూర్యాపేట అసెంబ్లీ స్థానంలో ఓటమి పాలు కాగా, బిఆర్ఎస్ అక్కడ గెలిచింది.

2 లో..





15లో...

- నిరుపయోగంగా డబల్ బెడ్‌రూమ్ గృహాలు
- ఒక్క ఇల్లుకూడా పంపిణీకి నోచుకోని యాదాద్రి భువనగిరి జిల్లా
- ఇందిరమ్మ కమిటీల ఏర్పాటులో జాప్యం
- ఇళ్లమంజూరు, కేటాయింపు ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్

# ఇళ్లకోసం ఎదురుచూపులు

ప్రభాతవార్త, సూర్యాపేట : నిరుపేద ఏళ్ల తరబడి రెండు పడకల గదుల ఇళ్లకోసం ఎదురుచూస్తున్నారు. నిర్మాణము పూర్తిచేసిన రెండు పడకల గదులు పంపిణీ చేయక, మరోవైపు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయకపోవడంతో నిరుపేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇస్తుందని ఎదురు చూస్తూ స్వంతంగా జరుగుతుందని కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. దసరా లోపు డబల్ బెడ్‌రూమ్‌లు పంపిణీ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ ఆచరణలో అమలు జరుగుతుందా అనేది ప్రశ్నార్ధకంగా మిగిలింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో డబల్ బెడ్‌రూమ్ ఇల్లు నిర్మాణము...

# ఖనిజ సంపదను మింగేస్తున్న అనకొండలు





మొదటి పేజీ తరువాయి

నిత్యం బాంబుల మోతతో పచ్చని పర్యావరణాన్ని దెబ్బతీయడంతో పాటు అమాయక ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న క్రషర్‌లపై ఉక్కుపాదం మోపాల్సిన విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు మచ్చుకైనా కనిపించడం లేదు. వాస్తవంగా మైనింగ్ సేఫ్టీ నిబంధనల ప్రకారం క్వాలిఫైడ్ మేనేజర్, నైపుణ్యం కలిగిన ఫోర్‌మెన్, మైల్‌మెట్ బ్లాస్టర్‌లను నియమించుకోవాలి. వీరి పర్యవేక్షణలో బ్లాస్టింగ్‌లు జరగాలి. మెజార్టీ గనుల్లో ఇది అమలుకు నోచుకోవడం లేదు. ఫలితంగా బొమ్మలరామారం మండలంలోని పెద్దపర్వతాపురం, రామలింగంపల్లి, మర్యాల, పేరారం, బొమ్మలరామారంతో పాటు, చౌటుప్పల్ మండలం మల్కాపురంతో పాటు పోచంపల్లి మండలంలోని అనేక గ్రామాల్లో రోజు రోజుకు అక్రమ క్వారీలు పుట్టుకొస్తున్నాయని స్థానిక గ్రామాల ప్రజానీకం సంబందిత అధికారులకు ఫిర్యాదులు చేస్తే ఏ గ్రామంలో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయో అక్కడి స్థానిక ప్రజానీకం ఎదుర్కొంటున్న ఇబ్బందులతో పాటు ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీని ఎగురవేస్తున్న క్రషర్‌ల పేర్లతో సహా జిల్లా స్థాయి అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు చేసినా తమకు ఎక్కడ ఎటువంటి ఫిర్యాదులు రాలేదంటూ జిల్లా కలెక్టర్‌కు అందించే నివేదికల్లో తప్పుడు గణాంకాలు పొందుపరుస్తుండడం గమనార్హం. అక్రమంగా నిర్వహిస్తున్న క్రష్టర్‌లతో తమ జీవితాలు రోడ్డు పాలు అవుతున్నాయో సంబంధిత నిబంధనలకు తూట్లు పొడుస్తున్న అక్రమార్కులపై కొరడా ఝులిపించాలని లిఖిత పూర్వకంగా సంబంధిత అధికారులకు ఎన్నో మార్లు ఫిర్యాదులు వెళ్ళిన వాటిపై కొరడా ఝులిపించాల్సిన అదికారులే దొడ్డి దారిన క్రషర్‌ల నిర్వహకులతో లోపాయికారికంగా మంతనాలు జరుపుకున్నట్లు తెలుస్తుంది. కాగా … చౌటుప్పల్ మండలం మల్కాపురం గ్రామంలో నిబందనలకు తూట్లు పొడవడంతో పాటు అనుమతి పొందేది కొంత అయితే అనదికారికంగా ఇతర ప్రదేశాల్లో మైనింగ్ సంపదను తొలుస్తూ అనధికాలంలోనే అక్రమార్కులు కోట్లకు పడగలెత్తుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. భూధాన్‌పోచంపల్లి మండలంలో రాచకొండ గుట్టలకు సమీపంలో పచ్చని ప్రకృతి రమణీయంతో ఉన్న గుట్టలపై మైనింగ్ నిర్వహకులు కన్నేశారు. ప్రభుత్వం నుంచి అనుమతి పొందింది జానడైతే అటవీ శాఖ భూముల్లో ఉన్న గుట్టలను అనకొండల్లా మింగేస్తున్నా జిల్లా మైనింగ్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలోని తనిఖీలకు వెళ్ళకుండా మమ అనిపిస్తున్నారే తప్ప అక్రమార్కులపై కొరడా జలిపించిన దాఖలాలు మచ్చుకైన కనిపించడం లేదు. ఫలితంగా అటవీ శాఖ భూములు రోజురోజుకు క్రషర్ విధ్వంసంతో గుట్టలు కనుమరుగైపోతున్నాయి. ఇదిలా ఉండగా … అనుమతులు లేకుండా అడ్డగోలుగా ఎక్స్‌ఫోజ్‌లతో అనుభవం లేని కార్మికులతో బాంబుల మోతలు మోగిస్తుండడంతో అనేకమంది కార్మికుల నిండు ప్రాణాలు గాలిలో కలుస్తున్న సంబంధిత విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎస్‌వోటీ, బృందాలు క్షేత్రస్థాయిలోకి రాకుండా క్రషర్ నిర్వహకులు తమ పలుకుబడిని ఉపయోగించి జిల్లా స్థాయిలోనే రాజీ కుదుర్చుకుంటున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తుంది.

### మట్టిని తొలిచేస్తూ సంపదను దోచేస్తున్నా ..
### నోరు మెదపని మైనింగ్ శాఖ

తెలంగాణ రాష్ట్రంలో రెండవ తిరుపతిగా పరిడవిల్లుతున్న శ్రీయాదగిరిలక్ష్మీనరసింహాస్వామి దేవస్థానానికి కూతవేటు దూరంలోని అటవీ శాఖ భూముల్లో గల గుట్టలను యద్ధేశ్చగా తొలిచేస్తున్నారు. నిబంధనలను తుంగలో తొక్కి మట్టిని తొలిచేస్తూ ఖనిజ సంపదను అడ్డగోలుగా దోచేస్తున్నా తమకు ఏ నాడు ఎటువంటి ఫిర్యాదు రాలేదంటూ తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నా మైనింగ్ శాఖ అధికారుల నిర్వాకంపై అనేక ఆరోపణలు వెల్లవెత్తుతున్నాయి. యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపురం, దతరపల్లి, మాసాయిపేట, తదితర గ్రామాలకు సమీపంలో అటవీ శాఖకు సంబంధించిన భూముల్లో గల గుట్టలను నిట్ట నిలువునా తొలుస్తూ బడా రియలేస్టేట్ వ్యాపారులు కళ్లముందే కోట్లాది రూపాయలు విలువ చేసే మట్టిని తొడిచేస్తున్న వాటిని అడ్డుకోవాల్సిన అధికార యంత్రాంగం సమాచారం తెలిసి కూడా కుర్చీలకే పరిమితం అవుతున్నారని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతులకు మించి అడ్డగోలుగా దోచేస్తున్న అక్రమార్కులపై క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందాల సారధ్యంలో డీజీపీఎస్, ఈటీఎస్ సర్వేలతో సమగ్ర విచారణ జరిపిస్తే అక్రమార్కుల బాగోతాలు అనకొండల మింగేసిన ప్రభుత్వ రాయల్టీ కక్కించే పరిస్థితులు పుష్కలంగా ఉన్నప్పటికి కార్యాలయాల నుంచి సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలోకి అడుగు పెట్టలేకపోతుండడం పట్ల బలమైన ఆరోపణలకు తావిస్తున్నాయి.



# కాంగ్రెస్‌లో గుంపుల లొల్లి

మొదటి పేజీ తరువాయి

పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు గడిచిపోయింది. జిల్లా స్థాయిలో ఇంకా పదవుల పంపకం జరగలేదు. సుదీర్ఘ కాలంగా పార్టీకి సేవలు అందించిన సీనియర్లు ఇంకా పదువులకు దూరంగానే ఉన్నారు. త్వరలోనే జరగనున్న స్థానిక ఎన్నికల్లో సర్పంచులుగా ఎంపీటీసీ సభ్యులు, జెడ్పిటీసీ సభ్యులుగా, ఎంపీపీలుగా, జిల్లా పరిషత్ ఛైర్మన్లుగా, అదే మాదిరిగా వచ్చే ఏడాది జనవరిలో జరగాల్సిన మున్సిపల్ ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్లుగా, మున్సిపల్ ఛైర్మన్లుగా పదువులు పొందే అవకాశం పార్టీ కేడర్‌కు ఉంది.

ఈ కారణంగానే తమలో అంతర్గతంగా ఎంత అసంత్రుప్తి ఉన్నా అణిచి పెట్టుకుంటున్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, వారి అనుచర నాయకులతో పొసగని వారు అక్కడక్కడ తమ వ్యతిరేకతను ప్రకటిస్తూనే ఉన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన ఇతర పార్టీ నాయకులతో పాలు, వారి వెంట వచ్చిన కేడర్‌తోనే సమస్యలు వస్తున్నాయని సమాచారం.

### 3 నియోజకవర్గాల్లో అసమ్మతి కుంపట్లు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పన్నెండు నియోజకవర్గాల్లో పదకొండు స్థానాలు కాంగ్రెస్ చేతిలో ఉన్నాయి. ఇందులో ప్రధానంగా మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ శ్రేణుల మధ్య ఆధిపత్య పోరు సాగుతోంది. తుంగుతర్తి, నకిరేకల్, మిర్యాలగూడెం, నియోజకర్గాల్లో ఎమ్మెల్యే వర్గాలు వేరుగా రాజకీయం చేస్తున్నాయి. ముఖ్యంగా నకిరేకల్, తుంగతుర్తి నియోజకవర్గాల్లో పాత, కొత్త కాంగ్రెస్ అంటూ బేధాభిప్రాయాలు వచ్చినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల ముందట బీఆర్‌ఎస్ నుంచి వచ్చి కాంగ్రెస్‌లో చేరిన మందుల సామేలుకు టికెట్ దక్కింది. ఎన్నికల్లో ఆయన యాభైవేల పైచిలుకు ఓట్ల తేడాతో బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్‌ను ఓడించారు. అయితే తుంగుర్తి నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్‌డుగా మారనంత వరకు మాజీ మంత్రి ఆర్.దామోదర్ రెడ్డి ఇక్కడి నుంచే ప్రాతినిధ్యం వహించారు. అప్పటి నుంచీ ఆయనను నమ్ముకున్న కేడర్, సీనియర్ నాయకులు ఉన్నారు. ఇప్పుడు ఈ నియోజకవర్గంలో మొదటి నుంచి కాంగ్రెస్‌లో ఉన్నారు. మందుల సామేలుతో పాటు వచ్చి చేరిన వారు ఆయన ఎమ్మెల్యే అయిన తర్వాత కలిసి వచ్చిన వారు రెండు గ్రూపులుగా తయారయ్యారు. ప్రస్తుతం ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ వర్సెస్ కాంగ్రెస్ అన్న విధంగా పరిస్థితి తయారైంది. ఇటీవల అర్వపల్లిలో డీసీసీ ఉపాధ్యక్షులు యోగానంద చారి ఆధ్వర్యంలో దగాపడ్డ కాంగ్రెస్ నాయకుల్లారా కదలి రండి పేరుతో కీలక సమావేశం ఏర్పాటు చేసుకున్నారు.

ఈ సమావేశం జరకుండా పోలీసుల అడ్డంకులు కల్పించారు. నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తల ముందస్తు అరెస్టులు కూడా జరిగినట్లు సమాచారం కొద్ది రోజులుగా ఎమ్మెల్యే మందుల సామెలు తీరుపై సీనియర్ కాంగ్రెస్ నేతలు అసంతృప్తితో ఉండడమే ఈ విభేదాలకు కారణంగా కనిపిస్తోంది. మరోవైపు మరో ఎస్సీ రిజర్వ్‌డు స్థానమైన నకిరేకల్‌లో బహిరంగంగా గ్రూపులు బయటకు కనిపిస్తోంది. మరోవైపు మరో ఎస్సీ రిజర్వ్‌డు స్థానమైన నకిరేకల్‌లో బహిరంగంగా గ్రూపులు బయటకు కనిపించడం లేదు. కానీ ఎన్నికల ముందట బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చి ఎమ్మెల్యేగా గెలిచిన వేముల వీరేశం వెంట పార్టీలోకి వచ్చిన వారికి, ముందు నుంచీ కాంగ్రెస్‌తో కొనసాగిన వారి మధ్య పొసగడం లేదున్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. 2018 ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలిచింది. కానీ అప్పుడు ఎమ్మెల్యేగా గెలిచిన చిరుమర్తి లింగయ్య కాంగ్రెస్‌ను వీడి, బీఆర్‌ఎస్‌లో చేరారు. కానీ, చాలా మంది నాయకులు, ముఖ్య కేడర్ చిరుమర్తితో వెళ్లకుండా కాంగ్రెస్‌లోనే ఉంచిపోయారు. 2023 ఎన్నికల సమయంలో వీరేశం బీర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి రావడంతో ఆయన వెంట పెద్దసంఖ్యలోనే బీఆర్‌ఎస్ కేడర్, వీరేశం సొంత అనుచర వర్గం అంతా కాంగ్రెస్‌కు వచ్చారు.

ఎన్నికల్లో అంతా కలిసి పనిచేసినట్లు కనిపించినా ఇపుడు పాత, కొత్త కేడర్‌గా విడిపోయినట్లు సమాచారం. మొదటి నుంచి కాంగ్రెస్‌లో ఉన్న నాయకులు ఎమ్మెల్యేకు దగ్గరకాలేకపోతున్నారు. చెబుతున్నారు. మిర్యాలగూడెం నియోజకవర్గంలోనూ ఎమ్మెల్యే వర్గం, వ్యతిరేక వర్గంగా కాంగ్రెస్ చీలిపోయినట్లుచెబుతున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) గెలిచారు. ఈ నియోజకవర్గంపై ముందు నుంచీ సీనియర్ నాయకుడు జానారెడ్డికి మంచి పట్టుంది. ఆయనతో కలిసి నడిచే సీనియర్ నాయకుల సంఖ్య ఎక్కువ. జానారెడ్డి పెద్ద తనయుడు రఘువీర్ రెడ్డి పార్లమెంటు ఎన్నికల్లో నల్గొండ ఎంపీగా విజయం సాధించారు. ఆయన మిర్యాలగూడెం కేంద్రంగానే ఎంపీ కార్యాలయాన్ని నిర్వహిస్తూ అక్కడి నుంచి పనిచేసుకుంటున్నారు. కాగా కాంగ్రెస్‌లోని మెజారిటీ కేడర్ ఆయన వెంట ఉండగా, ఎమ్మెల్యే నామ మాత్రం అయ్యారన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఇక్కడా రెండు గ్రూపులుగా పార్టీ రాజకీయం జరుగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల ముంగిట నియోజకవర్గాల్లో వస్తున్న గ్రూపుల లొల్లి పార్టీ విజయావకాశాలపై ప్రభావం చూపే వీలుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల శంకుస్థాపనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

నల్గొండ, మునుగోడు నియోజకవర్గ వర్గాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలకు శుక్రవారం స్థాపన. నల్గొండలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మునుగోడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలు శంకుస్థాపన, రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో ప్రామాణిక విద్యను అందించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 11న (శుక్రవారం) నల్గొండ జిల్లాలోని నల్గొండ, మునుగోడు నియోజకవర్గాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. గురువారం ఆయన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాల శంకుస్థాపన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ వర్గాల విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలన్న ఉద్దేశంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 11న ఉదయం 10 గంటలకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ నియోజవర్గానికి సంబంధించి నల్గొండ సమీపంలోని గంధవారిగూడెంలో, మునుగోడు నియోజకవర్గానికి సంబంధించి మునగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మునుగోడు మండలం కల్వకుంట్ల గ్రామం వద్ద శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. ఈ పాఠశాలల శంకుస్థాపన కార్యక్రమాలను పండగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులందరిని ఆహ్వానించాలని చెప్పారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలకు చెందిన తల్లిదండ్రులు, టీచర్లు, అంగనివాడీ టీచర్లు, మహిళ సంఘాల ప్రతినిధులు హాజరయ్యేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శంకుస్థాపనలు నిర్వహించే చోట డయాస్, స్టేజీ, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తాగునీరు, ఎల్‌ఈడి స్క్రీన్‌ల వంటి అన్ని ఏర్పాట్లు చేయాలని ఏర్పాట్లలో ఏలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ స్కూళ్ల నిర్మాణాలను రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో నిర్మించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, ఆర్ అండ్ బి ఎస్‌ఈ సత్యనారాయణరెడ్డి, సంబంధిత శాఖల అధికారులు మాట్లాడారు.

# అంబరాన్ని అంటిన సద్దుల బతుకమ్మ వేడుకలు

**చౌటుప్పల్, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండల వ్యాప్తంగా గురువారం సద్దుల బతుకమ్మ అంబరాన్ని అంటాయి. గ్రామ గ్రామాన. వాడ వాడలో పెద్ద సంఖ్యలో మహిళలు ప్రత్యేకంగా తయారు చేసిన రంగురంగుల పూలతో తయారు చేసిన బతుకమ్మలతో ఆటా.. పాటలను నిర్వహించారు. ఉదయం నుంచి గునుగు, జిల్లేడు, గన్నేరు, చామంతి, గడ్డిపువ్వులను తెచ్చి పోటీ పడి మహిళలు పెద్ద ఎత్తున రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను తయారు చేసి ఉత్సవాలను నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యలయం వద్ద మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు-సంధ్య దంపతుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు బతుకమ్మలను తయారు చేసి ఆటా..పాటలను నిర్వహించారు. అదే విధంగా రామాలయం వద్ద, మార్కండేయ ఆలయం వద్ద, రత్నానగర్, శాంతినగర్, వలిగొండ రోడ్డులోని కళ్లెం పెంటారెడ్డి నగర్, బంగారిగడ్డ, హనుమాన్‌నగర్, విద్యానగర్ తదితర ప్రధాన కాలనీల్లో పెత్త ఎత్తున బతుకమ్మలను తయారు చేసి రాత్రి పొద్దుపోయే వరకు మహిళలు పెత్త సంఖ్యలో బతుకమ్మ ఆటా.. పాటలతో సద్దుల బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. అనంతరం మలిద ముద్దలు, ప్రత్యేకంగా తయారు చేసిన స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం బతుకమ్మలను నాగులకుంట, ప్రధాన ఆలయాల్లో నిమజ్జనం గావించారు. వేడుకల్లో పట్టణ ప్రముఖులు వివిధ రంగాలకు చెందిన ప్రతినిధులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కొనసాగుతున్న దుర్గా శరన్నవరాత్రోత్సవాలు





**చౌటుప్పల్, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండల వ్యాప్తంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను కన్నుల పండుగగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానాలను నిర్వహించారు. స్థానిక మార్కండేయ దేవస్థానంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, తాడూరి పరమేష్, ఆలయ అధ్యక్షులు గోశిక నర్సింహ, బావనారుషి, బడుగు బాలరాజు, గోశిక బాలరాజు, బడుగు ప్రకాష్, బాలనర్సింహ, యశ్వంత్, శ్రీనివాస్, శ్రీరాములు, ధనుంజయ్య, ఆలయ పూజారి నర్సింహులు తదితరులున్నారు. అదేవిధంగా వలిగొండ రోడ్డులో గల కెపిఆర్ కాలనీలో ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి దుర్గాదేవిని సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసనంతో పాటు నోటు పుస్తకాలు, పెన్నులు, స్లేటు తదితరాలను అందజేశారు. వేడుకల్లో కాలనీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాస్‌రెడ, కాలనీ వాసులు బొంగు గోపాల్, బొక్క యాదిరెడ్డి, వెలిగ రాజిరెడ్డి, దర్శనపు యాదయ్య, అవిశెట్టి లింగస్వామి, బొంగు వెంకటేశం, బొక్క విక్రమ్‌రెడ్డి, నున్న ప్రసాద్, ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఐలేని మహిపాల్‌రెడ్డి, సింగిరెడ్డి వెంకటనర్సింహారెడ్డి, సింగిరెడ్డి ప్రదీప్‌రెడ్డి, యాస శివకుమార్‌రెడ్డి, యాస మణిదీప్‌రెడ్డి, వెల్గ వరుణ్‌రెడ్డి, గంగిరెడ్డి శ్రీవల్లిరెడ్డి, వెలిగ సౌమ్య, స్నేహలత తదితరులున్నారు.

## ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌ను మార్చాలని ఎన్‌హెచ్ఎఐ రీజినల్ మేనేజర్‌కు వినతి

**చౌటుప్పల్, అక్టోబర్ 10 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మున్సిపాలిటీకి తూరు ్ప భాగంలో నిర్మింపతలపెట్టిన ట్రిపుల్ ఆర్ రోడ్డు అలైన్‌మెంట్‌ను మార్చాలని కోరుతూ మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో భూ నిర్వాసితులు గురువారం ఎన్‌హెచ్ఎఐ రీజినల్ మేనేజర్ పి.శివకుమార్, గజ్వేల్ పిడి ఎం.మాధవిలను వేర్వేరుగా కలిసి విన్నవించారు. ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లగా చౌటుప్పల్, రాయగిరి, గజ్వేల్ అలాన్మెంట్ మార్చాలని వినతిపత్రం అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన రీజినల్ మేనేజర్ అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు భూ నిర్వాసితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడి , మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, రామలింగంగౌడ్, జాల శ్రీశైలం యాదవ్, అవిశెట్టి పండు, దబ్బేటి రాములు, అనిల్‌కుమార్, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, బొమ్మిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, నాగెళ్లి దశరథ, సందగళ్ల మల్లేశం, బోరెం శేఖర్‌రెడ్డి, ఎసిరెడ్డి దామోదర్‌రెడ్డి, జాల వెంకటేశం, బొజ్జ రమేష్, బోగయ్య, మంద బాలక్రిష్టారెడ్డి, రమేష్, యాదయ ్య, నర్సింహ, జంగయ్య, గాలయ్య, అంజయ్య, యాదయ్య తదితరులున్నారు.

## పిడుగు పాటుకు మహిళా మృతి.. మరో ముగ్గురికి గాయాలు





**మిర్యాలగూడ, అక్టోబర్ 10 ప్రభాతవార్త** పిడుగు పాటుకు మహిళ మృతి చెందగా, మరో ముగ్గురు గాయాలైన ఘటన దామరచర్ల మండలం వీర్లపాలెం శివారులో గురువారం చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..వీర్లపాలెం గ్రామానికి చెందిన పాతులోతు హనిమి(50), మరికొందరుకూలీలతో కలిసి గ్రామ శివారులోని వ్యవసాయ క్షేత్రాలలో మిరప తోటలో కలుపు తీసేందుకు వెళ్లారు. మధ్యాహ్నం సమయంలో అకస్మాత్తుగావర్షం కురుస్తుండడంతో సమీపంలోని వేప చెట్టుకిందికి వెళ్లారు. అదే సమయంలో వేపచెట్టుపై పిడుగు పడడంతో హనిమి అక్కడికక్కడే మృతి చెందగాతేజావత్ సక్రియ,తేజావత్ కళావతి, పాతులోతు గుగానీలు గాయాలతో స్పృహ తప్పి పడిపోవడంతో సమీప పొలాలోని కూలీలు బంధువులకు,108కు సమాచారం అందించడంతో క్షత గాత్రులను చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై మృతురాలిపెద్ద కుమారుడు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లువాడపల్లి ఎస్ఐ శేఖర్ తెలిపారు. పండుగ కావడంతో పిడుగు రూపంలో వ్యవసాయ కూలీ మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలుఅలుముకున్నాయి.

## నేరాలు-దారుణాలు

# ఇసుక అక్రమ డంపు సీజ్

..అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

...తహసీల్దార్ , ఎస్ఐ



**పెన్‌పహాడ్,10అక్టోబర్,ప్రభాతవార్త:** ఇన్చార్జ్ తహసీల్దార్ లాలు నాయక్ ఉత్తర్వుల మేరకు మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలో అక్రమంగా డంపు చేసిన ఇసుకను గురువారం సీజ్ చేసినట్లు ఎస్ఐ పెరిక రవీందర్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఆర్ఐ రంజిత్‌రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ మురళీధర్‌రెడ్డి పంచనామా చేసి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామానికి చెందిన సుంకరబోయిన సంజీవ వ్యవసాయ క్షేత్రంలో 15 ట్రక్కులు,భూక్య టీక్యా నాయక్ వ్యవసాయ క్షేత్రంలో 9ట్రక్కుల ఇసుకను డంప్ చేయగా, సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.అక్రమంగా ఇసుక తరలించినా , డంపు చేసినా వాళ్లా చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ నరేష్‌రెడ్డి ,ఉన్నారు.

## గుర్తుతెలియని వృద్ధురాలు మృతి

**మిర్యాలగూడ, అక్టోబర్ 10 ప్రభాతవార్త**



మిర్యాలగూడ బస్టాండ్ సమీపంలో బిక్షాటన చేస్తున్న గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందిన ఘటన గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంగత కొంతకాలంగా మిర్యాలగూడ పట్టణంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో పరిధిలో బిక్షాటన చేస్తున్న వృద్ధురాలు అనారోగ్యం కారణంతో గత ఈనెల 27న మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో భద్రపరిచినట్లుటూటౌన్ సిఐ నాగార్జున తెలిపారు. మృతురాలి వివరాలు తెలిసిన వారు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాల్సిందిగా కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**వేములపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త**



కారు ఆటోని ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామ శివారులోని నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిపైగురువారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శెట్టిపాలెం గ్రామానికి చెందిన సారంగి సైదులు(40) పాత ఇనుము కొనుగోలు చేసి జీవనం సాగిస్తుంటాడు. మిర్యాలగూడలో దసరా పండుగ సందర్భంగా ఇంటి సరుకులు కొనుగోలు చేసి తన ఆటోలోఇంటికి వస్తున్నాడు. ఈ క్రమంలో మండల పరిధిలోని అన్నపరెడ్డిగూడెం క్రాస్ రోడ్డు నుండి శెట్టిపాలెం వైపుకు వస్తున్నాడు. హైదరాబాద్ నుండి మిర్యాలగూడ వైపు వెళ్తున్న కారు ఆటోను ఢీకొనడంతో ఆటో నడుపుతున్న సైదులు తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు 108కు ఫోన్ చేసి సైదులును మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే సైదులు మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు.మృతునికి భార్యతో పాటు ఒక కుమారుడు, కుమార్తెలున్నారు. ప్రమాదం చేసిన కారు డ్రైవర్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతుని భార్య సైదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు తెలిపారు.

# అధికారుల నిర్ల్యంతో మున్సిపల్ ఆదాయానికి గండి

**కోదాడ టౌన్ ప్రభాతవార్త:**
మున్సిపాలిటీలో అధికారుల నిర్లక్ష్యంతో మున్సిపల్‌కు రావలసిన లక్షల రూపాయల ఆదాయానికి గండి పడింది. మున్సిపల్ పరిధిలో ఎలాంటి నిర్మాణాలు జరగాలన్న ముందస్తుగా నిర్మాణపు అనుబద్ధుని తీసుకోవాల్సి ఉంది. ఇందు గారు నిర్దేశించిన మొత్తాన్ని ప్రభుత్వానికి చెల్లించి అనుమతులు పొందవలసి ఉంది. దీన్ని పర్యవేక్షించేందుకు మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ పేరిట ప్రత్యేక విభాగం సిబ్బంది ఉన్నప్పటికీ పట్టణంలో నిర్మాణం అవుతున్న అనేక అనధికార నిర్మాణాలను అడ్డుకోకపోవడంతో మున్సిపల్‌కి రావాల్సిన ఆదాయం పెద్ద ఎత్తున జరుగుతుంది. సాధిక అధికారులు రాజకీయ ఒత్తిళ్లతో పాటు మామూళ్లకు అలవాటు పడి అలమతులే నిర్మాణాలను అడ్డుకోకపోవడంతో పట్టణంలో యదేచ్ఛగా పెద్ద ఎత్తున నిర్మాణాలు కొనసాగుతున్నాయి. వీటిలో లక్షల రూపాయలతో నిత్యం వ్యాపారం చేసే వయసులతోపాటు వివిధ రకాల గోడౌన్ల నిర్మాణం అవుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకున్న దాఖలు లేవన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పట్టణంలోని హుజూర్నగర్ రోడ్ మేళ్లచెరువు రోడ్ ఖమ్మం రోడ్లలో భారీ పరిమాణంలో అనుమతులు లేని గౌడంలు నిర్మాణం అవుతున్నప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో నిర్మాణపు అనుమతి ఫ్లేస్‌తో పాటు ఇంటి పన్ను సైతం మున్సిపల్ కోల్పోతుంది. టౌన్ ప్లానింగ్ విభాగంలోని సిబ్బంది నూతనంగా రావడంతో పాటు సమయపాల పాటించకపోవడంతో పట్టణం లో జరుగుతున్న పరిణామాలను పరిశీలించి ఉన్న అధికారులకు నివేదిక సైతం అందించే పరిస్థితిలో లేరు. ఆర్డిఓ అధ్యక్షతన డిఎస్పి ఎన్ఎస్‌పీడీ 5 అధికారి లత కూడిన టాస్కోర్స్ అక్రమ నిర్మాణాలను అనుమతి లేని నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన కోదాడ మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ నుండి నేటి వరకు కనీసం సదరు నిర్మాణాలను గుర్తించి దాఖలు కూడా లేవు. దీంతో టాస్క్ ఫోర్స్ సైతం నిర్వీర్యంగా మారిందన్న విమర్శలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పట్టణంలో జరుగు తున్న నిర్మాణాలను పరిశీలించి అనుముతి లేని నిర్మాణాలను నిలిపివేసి అనుమతి పొందే విధంగా చర్యలు తీసుకున్నట్లయితే మున్సిపల్ ఆదాయానికి లక్షలాది రూపాయల ఆదాయం లభించే అవకాశం ఉంది. టాస్కోర్స్‌కు అక్రమ నిర్మాణాలు అనుమతి నిర్మాణాలు వివరాలను అందించినట్లయితే ఉన్న అధికారులు చర్యలు తీసుకొని మున్సిపల్ ఆదాయాన్ని పెంచే అవకాశం ఉంది.

## చీరల పంపిణీ

**నడిగూడెం,అక్టోబర్10, ప్రభాతవార్త :**



మండలంలోని రత్నవరం గ్రామంలో కోలాటం నేర్చుకున్న మహిళలకు దాత ముందుకు వచ్చి కోలాట బృందానికి గురువారం చీరలను పంపిణీ చేశారు. డీఎన్‌సీ విక్టరీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ గుండు వెంకట్‌గౌడ్ మహిళలకు చీరలను అందజేశారు. 9 రోజులుగా బతుకమ్మ వేడుకలను ఎంతో ఆనందోత్సాహాలతో కోలాటాలు వేస్తూ పాటలు పాడుతూ వేడుకలు జరుపుకోవడం సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సరిత, గీతిక, సీతారాములు, వెంకటేశ్వర్లు, నర్సింహారావు, గోపి, సైదమ్మ, లక్ష్మి, సులోచన, రమాదేవి, భాగ్యలక్ష్మి, కృష్ణవేణి, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అన్నవితరణలో ఆధ్యాత్మికకు ప్రతీకలు

-సీఐ రాము



**కోదాడ టౌన్, ప్రభాతవార్త :** అన్నవితరణలు ఆధ్యాత్మికకు ప్రతీకలని పట్టణ సీఐ రాము అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. స్థానిక కోదండ రామస్వామి దేవాలయంలో గురువారం అమ్మవారి జన్మనక్షత్రమైన మూలనక్షత్రం సందర్భంగా నాగుబండి వీరయ్య, భద్రమ్మ మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... దుర్గ నవరాత్రి ఉత్సవాలను భక్తి భావంతో నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కుంకుమ పూజ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాల్లో అన్నారు. అదేవిధంగా పట్టణంలోని పరమేశ్వరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కార్పొరెట్ శక్తులకు ఉడిగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

పెదలకు అండా ఎర్రజెండా



**చిలుకూరు, అక్టోబర్ 10 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం కార్పొరెట్ శక్తులకు ఉడిగం చేస్తూ పెదలను విస్మరిస్తున్నారని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి విమర్శించారు. గురువారం మండలంలోని మాదవగూడేం గ్రామంలో జరిగిన సిపిఐ(ఎం)8వ మండల మహసభకు ముఖ్య అతిధులుగా హజరై ప్రసంగించారు. దేశంలోని మతోన్మాద శక్తులు బిజేపి దాన్ని అనుబంద సంఘాలు అదికారంలో ఉండటం వల్ల మైనార్టీ మతాలపై రోజు రోజుకు తీవ్రమైన దాడులు జరుగుతున్నాయన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్ధిక విదానాలను అమలు చేస్తూ దేశాన్ని బ్రస్టు పటిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అదికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఎ ఒక్క హమీలు కుడా అమలు చేయడంలో ఆలసత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని అన్నారు. ప్రజా సమస్యలపై ఎర్రజెడా నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం)జిల్లా కార్యవర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వర్లు, సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జె, నరసింహరావు, మండల కార్యదర్శి నాగేటి చినరాములు, వెనేపల్లి వెంకటేశ్వరరావు, బత్తిని అలివేలు తదితరులున్నారు.

## సిపిఐ(ఎం) మండల కార్యదర్శిగా రాములు

**చిలుకూరు, అక్టోబర్ 10 ప్రభాతవార్త :**



సిపిఐ(ఎం) చిలుకూరు మండల కార్యదర్శిగా బెతవోలు గ్రామానికి చెందిన నాగేటి రాములురెండవ సారి ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. చిలుకూరు మండలంలోని మాదవగూడేం గ్రామంలో 8వ మండల మహసభలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి సహక్షంలో ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన సిపిఐ(ఎం)నాయకులకు పార్టీ కార్యకర్తలకు దన్యవాదాలు తెలిపారు. మండలంలో సిపిఐ(ఎం) పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## పారిశ్రామికవేత్త రతన్ టాటా మరణం తీరనిలోటు

**మునగాల ప్రభాతవార్త:**
ప్రపంచం గర్వించదగ్గ గొప్ప పారిశ్రామికవేత్త దేశంలోనే అత్యంత, ప్రజాదరన పొందిన సామాజికవేత్త రతన్ టాటా మరణం తీరని లోటని సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వారసత్వంగా వచ్చిన టాటా కంపెనీని అంచెలంచెలుగా విస్తరిస్తూ అభివృద్ధి పథంలో తీసుకువెళ్లి పారిశ్రామిక రంగంలో అత్యాధునిక టెక్నాలజీతో సామాన్యుల నుంచి కోటీశ్వర్ల వరకు ఉపయోగించే వివిధ మోటార్ వెహికల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చి అందరి మన్ననలను పొంది టెలికాం రంగంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టి మిగిలిన వారికి ఆదర్శంగా నిలుస్తూ ఎన్నో లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిఇస్తూ తను నెలకొల్పిన సంస్థల నుంచి తయారు కాబడిన ప్రతి వస్తువును నాణ్యతకు ప్రాధాన్యమిస్తూ ఒక మచ్చలేని పారిశ్రామికవేత్తగా గుర్తింపు పొంది. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇచ్చే అవార్డులు. పద్మ విభూషన్, పద్మభూషణ్ తదితర అవార్డులను సొంతం చేసుకున్నాడు. అదేవిధంగా పారిశ్రామిక రంగాల వారికి వివిధ దేశాలు అందించే అత్యున్నతమైన అవార్డులను అందుకున్నారన్నారు.

కోదాడ వార్త



## ఘనంగా సద్దుల బతుకమ్మ

**నడిగూడెం,అక్టోబర్10, ప్రభాతవార్త :**



మండలకేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో మహిళలు నిలువెత్తు బతుకమ్మలను పేర్చారు. బతుకమ్మలను ఒక చోట ఏర్పాటు చేసి చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ వేడుకలను చేపట్టారు. ఎంగిలి పువ్వుతో ప్రారంభమైన ఈ వేడుకలు సద్దుల బతుకమ్మతో ముగిసాయి. మండలంలోని వివిద గ్రామాలలో మహిళలు పెద్ద ఎత్తున సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేశారు.

## నియామక ఉత్తర్వుల జిరాక్స్ ప్రతులను అందజేయాలి

**నడిగూడెం,అక్టోబర్10, ప్రభాతవార్త :**
డీఎస్సీ 2024లో స్కూల్ అసిస్టెంట్స్, సెకండరీ గ్రేట్ టీచర్స్‌గా ఎంపికైన అభ్యర్థులంతా నేడు నియామక ఆఖరు కాపీ జిరాక్స్ ప్రతులను, ఒక ధరఖాస్తును జిల్లా విద్యాశాఖాధి కార్యాలయంలో సమర్పించాలని జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ తెలిపారు. ఎంపికైన అభ్యర్ధులంతా అపాయింట్‌మెంట్ ఆర్డర్‌లను తీసుకున్న నేపథ్యంలో ధరఖాస్తుతో పాటు నియామక ఆర్డర్ జిరాక్స్ ప్రతులను అందజేయాలని అన్నారు.

## తెగుళ్ళ భారిన వరిపైర్లు

**నడిగూడెం,అక్టోబర్10, ప్రభాతవార్త :**



వాతావరణంలో మార్పు ఫలితంగా వరిపైర్లకు తెగుళ్ళు సోకాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో 20 రోజుల్లో పంట చేతికి వచ్చే సమయానికి తెగుళ్ళు సోకడంతో దిగుబడి తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని సాగర్ ఎడమ కాలువ కింద చెరువులు, బావుల కింద వరి సాగు చేశారు. ఈ వానాకాలంలో అదునులో వరిసాగు చేసినప్పటికి వాతావరణంలో మార్పుతో తెగుళ్ళు సోకడంతో దిగుబడి తగ్గుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాటాకు, తండాకు, ఆకుముడత తెగుళ్ళు, వరిపైర్లకు సోకాయి. మండలంలోని ఏ గ్రామంలో చూసిన తెగుళ్ళ భారిన వరిపొలాలు ఉన్నాయి. వివిధ రకాల మందులను పిచికారి చేసినప్పటికి తెగుళ్ళు అదుపులోకి రావడం లేదని రైతులు అంటున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రపర్యటన నిర్వహించి రైతులకు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. తెగుళ్ళ నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరిస్తున్నారు. అయినప్పటికి తెగుళ్ళు అదుపులోకి రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. దిగుబడి తగ్గి పెట్టిన పెట్టుబడి పూడే పరిస్థితి లేకుండా పోతుందని ఆవేదన చెందుతున్నారు. మరో 20 రోజుల్లో వరికోతలు ప్రారంభం కానున్నాయి. ఈలోపే తెగుళ్ళను అదుపులోకి తెచ్చేందుకు రైతులు నానా అవస్థలు పడుతున్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అలుగుబెల్లి నర్సిరెడ్డి

నల్గొండ 10 ప్రభాతవార్త

ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి 2025 మార్చిలో జరగనున్న ఎన్నికల్లో ప్రస్తుత శాసనమండలి సభ్యుడు అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోమారు నిలపాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని టిఎస్ యుఇఎఫ్ నల్లగొండ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నర్సిరెడ్డి గత ఐదున్నర సంవత్సరాలుగా శాసన మండలి సభ్యునిగా విద్యారంగం అభివృద్ధికి ఉపాధాయుల సంక్షేమం కోసం ప్రశంసనీయమైన కృషి చేశారని అన్నారు. వివిధ యజమాన్యాల ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యలతో పాటు వివిధ వర్గాల ప్రజా సమస్యలను కౌన్సిల్‌లో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేశారని పేర్కొన్నారు. సేవలకు గుర్తింపుగా మరొక మారు శాసన మండలి అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ అధ్యాపక మిత్రులకు ఇచ్చిన హామీ మేరకు తను నిరంతరం ప్రభుత్వ విద్యను కాపాడడం కోసం, ఉపాధ్యాయుల మరియు అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేశానని వారి సమస్యలను నిరంతరం శాసన మండలిలో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేశానని తెలిపారు. నల్గొండ ఉమ్మడి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల, జూనియర్



లెక్చరర్స్ సంఘం, పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపక సంఘం మోడల్ స్కూల్ సంఘం 5 రకాల గురుకుల ఉపాధ్యాయ సంఘాలు, మైనార్టీ వెల్ఫేర్ జనరల్ సొసైటీ తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ అసోషియేషన్ స్టేట్ జనరల్ సెక్రటరీ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్‌లు అలుగుబెల్లి నర్సిరెడ్డికి అభ్యర్థిగా తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాములు, రాష్ట్ర కార్యదర్శులు నాగమణి, రాజశేఖర్‌రెడ్డి, మోడల్ స్కూల్ రాష్ట్ర కన్వీనర్ కొండయ్య, మైనార్టీ గురుకులాల రాష్ట్ర కన్వీనర్ రాంబాబు, బిసి వెల్ఫేర్ సోషల్ వెల్ఫేర్ జనరల్ సొసైటీ గురుకుల జిల్లా బాధ్యులు, పాలిటెక్నిక్ కళాశాల సంఘం బాధ్యులు టిఎస్ యుటిఎఫ్ నల్లగొండ, సూర్యాపేట. యాదాద్రి, భువనగిరి జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రంగురంగుల పూలు తెచ్చి...బతుకమ్మను పేర్చి

- అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబురాలు
- తీరొక్క పూలతో పూజలు
- గౌరమ్మకు ప్రత్యేక పూజలు
- బతుకమ్మ, డిజె పాటలతో హోరెత్తిని ఊరువాడా
- ఉత్సాహంగా పాల్గొన్న యువతులు, మహిళలు

**చిట్యాల రూరల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** తెలంగాణ ఆడబిడ్డల పండుగ బతుకమ్మ ... ప్రపంచంలో ఎక్కడా మహిళలకంటూ ప్రత్యేక పండుగ లేదు. కానీ తెలంగాణ అతివలకు బతుకమ్మ ఆలోటును పూడ్చింది. తీరొక్క పువ్వును తీసుకొచ్చి అందంగా బతుకమ్మ పేర్చి ఆడపడుచులు ఆడిపాడే వేడుక ఇది. ఎంగిలిపూలతో మొదలయ్యే బతుకమ్మ సంబురం తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మతో ముగుస్తోంది. గురువారం సద్దుల బతుకమ్మ వేడుకలను చిట్యాల మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళలు, యువతులు, చిన్నారులు ఆనందోత్సహాలతో ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క చెట్టకు పూసిన రంగురంగుల పూలతో అక్కాచెల్లెళ్ళు అందంగా పేర్చిన బతుకమ్మల్లో పసుపుతో గౌరమ్మను సిద్ధం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆడపడుచులు నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మలను గ్రామ ప్రధాన కూడళ్లు, ఆలయాల ఆవరణలో, వాడల్లో ఒకచోట పేర్చి బతుకమ్మల చుట్టూ లయబద్ధంగా తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాల్లో.... బంగారు బతుకమ్మ ఉయ్యాలో..చిత్తు చిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ...



బంగారు బొమ్మ దొరికెనమ్మో ఈ వాడలోన అంటూ ఆలపించిన జానపద, డిజె పాటలతో ఊరువాడా హోరెత్తాయి. బతుకమ్మ పాటలకు అనుగుణంగా ఆడపడుచులు పాదం కదుపుతూ లయబద్ధంగా ఆడిపాడి సందడి చేశారు. తొమ్మిది రోజులు కొలిచిన గౌరమ్మను రాత్రివేళ సమీపంలోని చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలు వాయినం ఇచ్చి పుచ్చుకున్నారు. ఏడాదంతా తమ బతుకును చల్లగా చూడాలని గంగమ్మ ఒడికి చేరిన గౌరమ్మను వేడుకున్నారు. ఇతర ప్రాంతాల నుంచి తమ తల్లిగారి ఇంటికి వచ్చిన ఆడపడుచులు తమ పిల్లా పాపలతో బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్నారు. దీంతో గ్రామాలన్నీ సందడిగా మారాయి.

## పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కోమటిరెడ్డి

సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 10 పభాతవార్త



పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. సర్వేల్ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూంలను ఆ గ్రామానికి చెందిన పబ్బతి నిర్మల,వీరమళ్ల స్వాతి, మారోజు జయమ్మ, ఎల్లంకి అనుసూయలకు గురువారం మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు శ్రీను నాయక్, మాజీ సర్పంచు సతీస్, దోనూరి జైపాల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, సుక్క స్వామి, చిలుకరాజు రాజు శంకర్‌రెడ్డి, పగిళ్ల యాదయ్య, శ్రీధర్‌రెడ్డి, చెర్కు నరేష్, మహేష్, విజయ్ తదితరులున్నారు.

## వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

-పాటలతో కోలాటాలతో హోరెత్తిన కోదాడ

**కోదాడ ప్రభాతవార్త:** ఈనెల రెండున ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన బ్రతుకమ్మ సంబరాలు సద్దుల బతుకమ్మ వేడుకతో గురువారం ముగిసాయి. పట్టణంలోని కోదండ రామాలయం వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం బాలుర ఉన్నత పాఠశాల వెంకటశ్వర గ్రీన్ హోమ్స్ కాలనీ తదితర ప్రాంతాలలో గత తొమ్మిది రోజులుగా వైభవంగా భక్తిశ్రద్ధలతో బతుకమ్మ పండుగను నిర్వహించుకున్నారు. చివరి రోజైన సద్దుల బతుకమ్మ రోజున మహిళలు గత రోజుల కంటే పెద్ద బతుకమ్మలను నేర్చుకొని దేవాలయ ప్రాంగణాలకు చేరుకున్నారు. పోయిరావమ్మా బంగారు బతుకమ్మ మళ్లీ రావమ్మా మా ఇంటి బ్రతుకమ్మ అంటూ పలు రకాల భక్తి పాటలను పాడుకుంటూ కోలాటాలను ప్రదర్శించుకుంటూ పండుగను సంబురంగా నిర్వహించుకున్నారు. ఆలయ ప్రాంగణాల వద్ద సంబంధిత కమిటీ నిర్వాహకులు మహిళా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు.



# నల్లగొండ వార్త

## ఎల్‌ఓసి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కుంభం

బీబీనగర్, అక్టోబర్ 10 పభాతవార్త



బీబీనగర్ మండలం గుర్రాలదండీ గ్రామానికి చెందిన కాటెపల్లి రాములమ్మకు రూ.2.50 లక్షలు, కొండమడుగు గ్రామానికి చెందిన సిద్దుల ఆంజనేయులు రూ.3.50 లక్షల వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన ఎల్ఓసి చెక్కులను గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పంజాల ఆంజనేయులుగౌడ్, మాజీ జెడ్పీటిసి బాషబోయిన పెంటయ్య, నాయకులు బండమీది జంగయ్య, పెంటయ్య, అరిగె శ్రీధర్, బండమీది శ్రీరాంగౌడ్, ఎండి.అఫ్రోజ్ అలీ, పెంటబోయిన వేణు, ప్రసాద్, సందీప్, బానోతు గోపి నాయక్, ధరావత్ గోపి నాయక్, కాటెపల్లి నగేష్ తదితరులున్నారు.

## నూతన లైసెన్సులో ఐడి కార్డులు పంపిణీ

మునగాల ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని గ్రామ శివారులో ఉన్న శ్రీ కంఠమ మహేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో గురువారం గౌడ సంఘం నాయకులు మామిడి శ్రీనివాస్ గౌడ్, పెద్ద గౌడ్ నారగాని వెంకన్నలు మునగాల టీఎఫ్టీ క్రింద నూతన లైసెన్సులు, ఐడి కార్డులను 46 మంది గౌడ కులస్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుల వృత్తిని కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, గౌడ కులస్తులందరూ ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం కృషి చేయాలన్నారు. నూతన లైసెన్సు లు ఐడి కార్డు తీసుకున్నవారు తాళ్ల ఎక్కేటప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న రక్షణ కిట్లను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బత్తి నాగరాజు, అనంతుల కృష్ణ, మండవ లక్ష్మయ్య, సైదులు, రామకృష్ణ, మత్తయ్య, సైదేశ్వర రావు, ఉమా శంకర్, రాములు, గోపి తదితరులు పాల్గొన్నారు.

## చెరుపల్లి లక్ష్మమ్మకు నివాళులు

**కేతేపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** సిపిఎం పార్టీ కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు తల్లి చెరుపల్లి లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. వారి భౌతిక దేహానికి సిపిఐఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు బొజ్జ చిన్న వెంకులు సిపిఎం పార్టీ కేతేపల్లి మండల కార్యదర్శి చింతపల్లి లూర్థు మారయ్య, కత్తుల లింగస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



# త్రాగునీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే

...హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

చింతపల్లి,10అక్టోబర్,(ప్రభాతవార్త):

ఘడియ గౌరారం ఆంజనేయస్వామి గుడి చుట్టుపక్కల వాడలకు నీళ్ల రాక ఇబ్బంది పడుతున్న విషయాన్ని గ్రామస్తులు అందరూ కలిసి నీటి సమస్య గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా సాగు నీటిసమస్యతో ఇబ్బంది పడకూడదనే దృఢ సంకల్పంతో దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ తన నిధులతో గుడిపక్కన ఉన్న పాత బోరింగ్ పైపును వర్కర్లతో తీయించి అందులో కొత్త మోటార్ పైపులను గురువారం బిగించేలా చర్యలు తీసుకుని నీటిసమస్యను పరిష్కరించారు.మంచినీటి సమస్యను పరిష్కరించినందుకు ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు తంగేళ్ల శివకృష్ణ,మండల కాంగ్రెస్ కోశాధికారి గుణమోని కొండల్ యాదవ్,మాజీ ఎంపిటిసి కంబాలపల్లి స్వాతి యాదయ్య, మాజీ సర్పంచ్ హేమలత నరేందర్, గ్రామశాఖ ఉపాధ్యక్షులు నడింపల్లి శ్రీహరిగౌడ్, మస్తాన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నడింపల్లి శ్రీను గౌడ్, సైదులు,నరేష్, జనిగాల సతీష్‌యాదవ్, నాగముల గిరి, పున్న భీమేశ్వర్, కంబాలపల్లి నరేష్; పల్లపు ఈశ్వరయ్య, గ్రామ కార్యదర్శి సురేష్, కొర్పు వెంకట్‌రావు, సైదులు,వేముల నవీన్,నరసింహ, లైన్మెన్ లక్పతి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సద్దుల బతుకమ్మ సంబరాలు

చండూరు,10అక్టోబర్,(ప్రభాతవార్త):



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా పూల పండుగ సద్దుల బతుకమ్మ సంబరాలను గురువారం చండూరులో మహిళలు ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు.మహిళలు, యువతులు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆనంతోత్సాహాలతో బతుకమ్మలను అంతా ఒక్క చోట చేర్చి తెలంగాణ సంస్కృతి సాంప్రదాలను తెలియజేసే పాటలతో ఆడుతూ సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ బతుకమ్మ సంబరాల్లో రైతు సేవా సహకార సంఘం చైర్మన్ కోడిసుష్మ వెంకన్న,మహిళలు,చిన్నారులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే భగత్ జన్మదిన వేడుకలు

హాలియా, (ప్రభాతవార్త). అక్టోబర్ 10:



నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ జన్మదిన వేడుకలను గురువారం హాలియాలో భగత్ నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నోముల భగత్ భారీ కేక్‌ను కట్ చేసి



కార్యకర్తలకు పంచారు. అనంతరం అభిమానులు రక్తదానం చేశారు. అంతకు ముందు భగత్ పూలమొక్కను నాటారు. భగత్ జన్మదినం సందర్భంగా పలువురు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అశీర్వాదం తీసుకున్నారు. ఈసందర్భంగా కేసీఆర్ భగత్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, జవ్వాజి వెంకటేశం, పట్టణ అధ్యక్షుడు వడ్డే సతీష్‌రెడ్డి, పిడిగం నాగయ్య, తాటి సత్యపాల్, రవినాయక్, శ్రీనివాస్‌రెడ్డి, బొల్లం రవి, సురభి రాంబాబు, బొమ్మిశెట్టి అంజనేయులు, ఉడుతూరి శ్రీనివాస్‌రెడ్డి, లింగయ్య, సైదాచారి, రామలింగయ్య, మెండే సైదులు, కామెర్ల జానయ్య, మందా మురళి, రామలింగయ్య, వెంకటయ్య, నాగరాజు, బదిలీ సైదులు, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రసాద వితరణ దాతకు సన్మానం

కొండమల్లేపల్లి, అక్టోబర్ 10 (ప్రభాతవార్త):



దేవి నవరాత్రులలో భాగంగా మండల కేంద్రంలోని దుర్గానగర్ శ్రీ ఆంజనేయస్వామి దుర్గమాత దేవాలయంలో కొలువుదీరిన దుర్గామాత 8వ రోజు భక్తులకు దుర్గాదేవి అవతారంలో దర్శనమిచ్చింది. భక్తులు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి గురువారం పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ దాత కల్వకొల్లు రాధరాంరెడ్డి దంపతులను ఆలయ ధర్మకర్త పసునూరి యుగేందర్ రెడ్డి, ఎస్ఐ ముత్యాల రామ్మూర్తిలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ చిరంజీవి, మాజీ సర్పంచ్ అందుగుల ముత్యాలు, మాజీ వార్డు సభ్యులు కొడిదాల వెంకటయ్య, ఊరే జనార్దన్, మిర్యాల శ్రీనివాస్, ముచ్చర్ల కరుణాకర్, నారాయణరెడ్డి, అందుగుల వెంకటేష్, కోట్ల శోభ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ

హాలియా, (ప్రభాతవార్త). అక్టోబర్ 10:



అనుముల మండలంలో, హాలియా మున్సిపాలిటీలో సద్దుల బతుకమ్మను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా హాలియాలోని రామాలయంలో, శివాలయంలో, సాయిమందిరంలో, శ్రీవెంకటేశ్వరస్వామి అలయంలో, మండలంలోని అన్ని గ్రామాల్లో బతుకమ్మలతో మహిళలు ఆటలు ఆడి పాడారు. ఈసందర్భంగా పలువురు తీసుకువచ్చిన బతుకమ్మలను చూపరులను ఆకర్శించాయి. అనంతరం సాగర్ ఎడమ కాల్వలో బతుకమ్మలను వదిలారు.

# గ్రామాల్లో అన్నదానం

నడిగూడెం,అక్టోబర్10, (ప్రభాతవార్త) :

మండలంలో దేవీనవరాత్రుల వేడుకలు కొనసాగుతున్నాయి. గురువారం దుర్గాదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పలువురు దంపతులు పీటలపై కూర్చొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పూజారులు పూజా కార్యక్రమాలను చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను కన్నులవిందుగా తిలకించారు. నడిగూడెంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో అన్నదానంలో పాల్గొన్నారు. రామాపురం, తెల్లబెల్లి, రత్నవరం, బృందావనపురం, సిరిపురం, తదితర గ్రామాల్లో కూడా వేడుకలు ఘనంగా జరిగాయి. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.



# దుర్గాదేవి అలంకరణలో కొలువుదీరిన అమ్మవారు



బీబీనగర్, అక్టోబర్ 10 పభాతవార్త

దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు గురువారం దుర్గాదేవి అలంకరణలో కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. మండల కేంద్రంలోని పోచంపల్లి రోడ్డులో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద, వేణుగోపాల స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన మండపంలో పలువురు నాయకులు పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, మాజీ మండల రైతు సమన్వయ కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి గోళి నరేందర్‌రెడ్డి, విజయ మనోహర్‌రావు, మల్లగారి శ్రీనివాస్, కాసుల ఆంజనేయులు, పంజాల వెంకటేశం, పంజాల శ్రీనివాస్‌గౌడ్, బెండ ప్రవీణ్, వేణు, రఘునందన్‌గౌడ్, నరసింహారెడ్డి, రొద్ద శ్రీనివాస్, నెల్లుట్ల సుధాకర్, శ్రీనివాస్, లాలయ్య, రాలబండి వెంకటేశం, బసవరాజ్, బద్దం చంద్రశేఖర్‌రెడ్డి, జక్కి నగేష్ తదితరులున్నారు.

## అమ్మవారి జాతరకకు ఆలయ ముస్తాబ్

మునగాల (ప్రభాతవార్త):



అమ్మవారి జాతరకు మునగాల కనకదుర్గమ్మ అలయం ముస్తాబ్ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి అలంకరణతో పాటు ఆలయాన్ని విద్యుత్ దీపాలతో కాంతివంతంగా తయారు చేశారు. గురువారం రాత్రి గ్రామస్తులు ప్రబలు ఏర్పాటు చేసి ఊరు పురవీధుల కింద తిప్పుతూ గడపగడపన పూజలు అందుకుంటూ ఆలయానికి చేరుతుంది. శుక్రవారం వనభోజన కార్యక్రమం ఉండనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. భక్తుల అధిక సంఖ్యలో హాజరై కనకదుర్గ అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## రాములమ్మకు నివాళులు అర్పించిన దూదిమెట్ల

నార్కట్‌పల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త పట్టణ కేంద్రానికి చెందిన పల్లా రాములమ్మ అనారోగ్యంతో అకాల మరణం చెందారు.ఆమె మృతిపట్ల సంతాపం తెలుపుతూ ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్. ఆయన వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# చెరుపల్లి లక్ష్మమ్మకు శాసనమండలి చైర్మన్, ఎమ్మెల్యేల నివాళులు

*చిట్యాల, అక్టోబర్ 10, ప్రభాతవార్త:*

మాజీ ఎమ్మెల్సీ సిపిఎం పార్టీ కేంద్ర కమిటి సభ్యుడు చెరుపల్లి సీతారాములు తల్లి చెరుపల్లి లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనమండలి సభ్యులు వేముల వీరేశంలు లక్ష్మమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. జూలకంటి రంగారెడ్డి సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల కార్యదర్శిలు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, యండి జహంగీర్, పార్టీరాష్ట్ర అధ్యక్ష కార్యదర్శిలు అరుణజ్యోతి, కార్యదర్శి, మల్లు లక్ష్మి, మల్లు నాగార్జున రెడ్డి, అశాలత, కందాల ప్రమీల, బట్టుపల్లి అనురాధ, బండ శ్రీశైలం, మేక అశోక్‌రెడ్డి, జిట్ట నగేష్, బొజ్జ చిన్నవెంకులు, అవిశెట్టి శంకరయ్య, జెల్లల పెంటయ్య, బాలరాజు, అరూరి శ్రీను, యస్‌ఆర్ వెంకటేశ్వర్లు, చెర్కు పెద్దులు, లక్ష్మినారాయణ, చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, వనమా వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ నాయకులు జిట్ట నగేష్, నారబోయిన శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# చెరుపల్లి లక్ష్మమ్మకు పలువురు నివాళులు

*చిట్యాల, అక్టోబర్ 10, ప్రభాతవార్త:*



మాజీ ఎమ్మెల్సీ, సిపిఎం పార్టీ కేంద్ర కమిటి సభ్యుడు చెరుపల్లి సీతారాములు మాతృమూర్తి చెరుపల్లి లక్ష్మమ్మ అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఆమె పార్థీవ దేహానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె. జంగయ్యలు పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి, రాష్ట్ర కార్యదర్శి ముదిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మిర్యాల దామోదర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల యాదయ్య, టిఎస్‌యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుకుడాల గోవర్థన్ తదితరులున్నారు. భక్త మార్కండేయ పద్మశాలీ సంఘం నాయకుల నివాళులు: మాజీ ఎమ్మెల్సీ సిపిఎం కేంద్ర కమిటి సభ్యుడు సీతారాములు మాతృమూర్తి లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. సంఘం నాయకులు ఆమె మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంఘం ప్రతినిధులు జెల్లా మనోహర్, గంజి వెంకటేశం, జెల్ల సత్తయ్య, కుకుడాల గోవర్థన్, గంజి అంజయ్య, కృష్ణయ్య, తడక మురళి, రాపోలు లక్ష్మయ్య, పిల్లలమర్రి వెంకటేశం, సంగిశెట్టి మనోహర్, మిర్యాల ప్రకాష్, పురుషోత్తం, నరేష్ తదితరులు ఉన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

*చిట్యాల, అక్టోబర్ 10, ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం తహశీల్దార్‌కు సిపిఐ మండల సమితి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో పత్తి పంట వేసిన రైతాంగం వద్ద నెలరోజులుగా మధ్య దళారులు పత్తి కొనుగోలు జరుపుతున్నప్పటికి ప్రభుత్వ యంత్రాంగం నేటికి స్పందించకుండా సిసిఐ కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం మూలంగా మధ్య దళారులకు, బ్రోకర్లకు రూ. 6వేల లోపే క్వింటాలుకు అమ్ముకునే దుస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ మండల కార్యదర్శియండి అక్బర్, పట్టణ కార్యదర్శి ఎస్‌కె. షరీఫ్, దేశగాని బాలరాజు, గుండాల సత్తయ్య, రావుల చిన్న వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# కేతేపల్లి మండలంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

*కేతేపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:*



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకైన పండుగ బతుకమ్మ. గురువారం కేతేపల్లి మండలంలో బతుకమ్మ పండుగ ఘనంగా జరుపుకున్నారు. వివిధ రకాల పువ్వులతో మహిళలు బతుకమ్మను అందంగా పేర్చి అలంకరించారు. మహిళలు, యువతులు, చిన్నారులు నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మలను తీసుకొచ్చి కూడలిలో పెట్టి గౌరమ్మను కొలుస్తూ బతుకమ్మల చుట్టూ లయబద్ధంగా తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడుతూ, పాడుతూ సందడి చేశారు. అనంతరం బతుకమ్మలను స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. మండలంలోని చీకటిగూడెం గ్రామానికి చెందిన బత్తిని లావణ్య సోమశేఖర్ మరియు మాజీ సర్పంచి కోట వెంకటేశ్వర్‌రావు నాగమణి గత సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా 500 మందికి అన్నదాన కార్యక్రమం స్వచ్ఛందంగా జరుపుకున్నారు.

# నకిరేకల్ మండల పరిధిలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**నకిరేకల్ 10 ప్రభాతవార్త** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా బతుకమ్మ సంబరాలు ఆడబిడ్డలంతా ఆనందోత్సాహాలతో జరుపుకునే పండుగ బతుకమ్మ గడిచిన ఎనిమిది రోజులుగా తీరొక్క పూలతో ఎంతో సంబరంగా జరుపుకున్న బతుకమ్మ వేడుకల్లో భాగంగా నేడు చివరి రోజు నకిరేకల్ పట్టణ కేంద్రంలోని నాలుగో వార్డులో సద్దుల బతుకమ్మను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టే బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. చివరి రోజు సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలంతా ఒకచోట చేరి ఆడిపాడుతూ సంబరాలు చేసుకున్నారు. వందలాది మంది మహిళలు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడిపాడుతున్నారు. ఈ కార్యక్రమం బతుకమ్మకు మొదటి బహుమతిగా రాచకొండ సుజాత, రెండవ బహుమతి అలుగుబెల్లి లక్ష్మి, మూడవ బహుమతి గుత్త నాగలక్ష్మి, కళ్యాణ్ బహుమతులు కమిటీ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, నకిరేకల్ మున్సిపల్ చైర్మెన్ రజిత శ్రీనివాస్, నాలుగో వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, వైస్ చైర్మెన్ మురారిశెట్టి కృష్ణమూర్తి, పూజల శంబయ్య, పిఏసిఎస్ చైర్మెన్ నాగులవంచ వెంకటేశ్వరరావు, నాలుగో వార్డు కమిటీ సభ్యులు యాట మధుసుధన్‌రెడ్డి, చెరుకూరి చెన్నయ్య, గోలి చంద్రశేఖర్‌రెడ్డి, సూదిరెడ్డి బాబురెడ్డి, వెంకటమోహన్, పల్స వీరయ్య తదితరులు పాల్గొన్నారు.






# నలమాద పురుషోత్తంరెడ్డి దశదిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం

*నకిరేకల్ 10 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర నీటిపారదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కమార్‌రెడ్డి తండ్రి నలమాద పురుషోత్తంరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, బిజెఆర్ ఫౌండేషన్ చైర్మెన్ బచ్చుపల్లి గంగాధర్‌రావు. తదితరులు ఉన్నారు.

# రాచకొండ గోపిగౌడ్ ఆధ్వర్యంలో సభ్యత్వం కార్యక్రమం

*కేతేపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలంలోని కొండకిందిగూడెం చెరుకుపల్లి భీమారం కొప్పోలు గ్రామాలలో సభ్యత్వం కార్యక్రమం మండల అధ్యక్షులు రాచకొండ గోపిగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి కేతేపల్లి బిజెపి మండల ఇంచార్జి గుడుగుంట్ల సాయన్న గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సభ్యత్వం ఇంచార్జి సహా ఇంచార్జిలు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, రాచకొండ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు బెజవాడ సతీష్, పిట్టల వెంకట్, యువ మోర్చా నాయకులు బోల్కి చంటి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవిగా అమ్మవారి దర్శనం

*చిట్యాల, అక్టోబర్ 10, ప్రభాతవార్త:*



కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం అమ్మవారు శ్రీ దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వైభవంగా జరిగిన హోమంలో చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ మాధవి, బుద్ధ కృష్ణమూర్తి విమల, వలకీర్తి రమేష్, కళావతి, కమ్మర రవి దేవి, రాపోలు లక్ష్మయ్య పుష్పలత, నూనె లింగయ్య భాగ్యమ్మ దంపతులు పాల్గొన్నారు. అర్చకులు వాసుదేవశర్మ ఆచార్యత్వంలో ఈ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధికారి అంబటి నాగిరెడ్డి, డైరక్టర్లు బుద్ధ విమల కృష్ణమూర్తి, గంజి వెంకటేశం, వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగస్వామి, సాయిలు తదితరులు ఉన్నారు.

# జబర్దస్త్ ఆర్టిస్ట్‌ల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

## - ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 10 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలోని 17వ వార్డులో గల మటన్ మార్కెట్ సెంటర్‌లో దేవీ నవరాత్రి ఉత్సవాలతోపాటు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి జరిగిన బతుకమ్మ సంబరాల్లో జబర్దస్త్ ఆర్టిస్టులు వినోదిని, మోహన, శాంతిస్వరూపలు ప్రధాన ఆకర్షణగా నిలిచి ఆడి, పాడి భక్తులను, స్థానికులను అలరించారు. ఆర్టిస్టులను చూసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ముఖ్యంగా మహిళ భక్తులు, ఉత్సవ కమిటి సభ్యులు ఆర్టిస్టులతో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏలూరి రాంబాబు, బెల్లంకొండ అమర్, కమిటి సభ్యులు బెల్లంకొండ శోభ, బత్తిని ధనలక్ష్మి, కొమ్మగాని వెంకట రావమ్మ, బెల్లంకొండ చింటు, తండు వినోద్, ఎలక స్వాతి, బెల్లంకొండ మారెమ్మ, కప్పల భవాని, బెల్లంకొండ సంధ్య, హైమ, పద్మ, బత్తిని కవిత, గుండు అనసూయ, శాంత, ఏలూరి భాగ్యలక్ష్మి, భూపతి వరలక్ష్మి, తండు ఎల్లమ్మ, శైలజ, దొంతగాని లక్ష్మి, ప్రమీల, బాలెబోయిన లక్ష్మి, గోదారమ్మ, బత్తిని శ్రీనివాస్, బెల్లంకొండ ఉపేందర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా సద్దుల బతుకమ్మ ఉత్సవాలు

*గుండాల ప్రభాతవార్త:*



మండలంలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా గురువారం రాత్రి ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా ఆయా గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు, గ్రామ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది బతుకమ్మ ఆడే ప్రదేశంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు గ్రామ సమీపంలో బతుకమ్మ ఆడి, పాడి సమీపంలో ఉన్న చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఇందులో ప్రముఖులు ఆయా గ్రామాలలో బతుకమ్మ ఆడే ప్రదేశాలను సందర్శించి వారి వారి స్థాయిని బట్టి బతుకమ్మకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేశారు. ఇందులో భాగంగా అనంతారం, సుద్దాల, వెల్మజాల, మరిపడిగ, తురకలషాపురం, పెద్దపడిశాల, వస్తాకొండూర్, బండ కొత్తపల్లి గ్రామాల్లో రాత్రి పొద్దుపోయేంతవరకు మహిళలు బతుకమ్మను ఆడి పాడారు. బతుకమ్మ ఆడే ప్రదేశంలో గ్రామాభివృద్ధి కమిటీ, యూత్ క్లబ్బులు, యువజన సంఘాలు ఉత్సాహవంతులు బతుకమ్మకు ప్రథమ ద్వితీయ బహుమతులు అందజేశారు.

# తెలంగాణ ఆడబిడ్డల పూల పండుగ బతుకమ్మ

*పెద్దవూర, అక్టోబర్ 10 ప్రభాతవార్త:*



తెలంగాణ ఆడబిడ్డల పూల పండుగ బతుకమ్మ అని గాలి పవిత్ర లింగారెడ్డి అన్నారు. మండలంలోని బట్టుగూడెం గ్రామంలో గురువారం తెలంగాణ పెద్ద పండుగ సద్దుల బతుకమ్మ కావడంతో గాలి పవిత్ర లింగారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. గాలి పవిత్ర లింగారెడ్డి దంపతులు బతుకమ్మను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఊరందరినీ ఒకే వేదిక పైకి తీసుకొచ్చే పండుగ బతుకమ్మ తెలంగాణ ఆడపడుచులు ఎంతో సంతోషంగా ఆనందంగా ఉండాలన్నారు. పల్లెకు ఆనందాన్ని తీసుకొచ్చే పూల పండుగ సద్దుల బతుకమ్మ అన్నారు. తెలంగాణ ఆడపిల్లల ఆత్మగౌరవాన్ని సూచించే పూల వేడుక బతుకమ్మ అన్నారు. అనేక రకాలైన సద్దులు చేసి బతుకమ్మకు సమర్పించారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయాలో అంటూ, తంగేడు పువ్వుల చందమామ..బతుకమ్మ పోతుంది చందమామ అంటూ బతుకమ్మకు ఘనంగా విడ్కోలు పలికారు. ఆటపాటలతో బతుకమ్మను తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. తమ బంధువులకు, స్నేహితులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

*తుంగతుర్తి 10 ప్రభాతవార్త*



గత తొమ్మిది రోజుల పాటు తెలంగాణ ఆడపడుచులు ప్రకృతిలో లభించే పూలతో బతుకమ్మ వేడుకలు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేదే సద్దుల బతుకమ్మ. బతుకమ్మ వేడుకలలో ప్రకృతిని దైవంగా ఆరాధిస్తూ మహిళలు తీరొక్క పూలతో గౌరమ్మను ఘనంగా పూజించారు. ఉయ్యాలో...ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ గురువారం సాయంత్రం సద్దుల బతుకమ్మ వేడుకలు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో మహిళలందరూ మధ్యాహ్నం నుండే వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి వివిధ రంగులతో అద్ది అందంగా అలంకరించారు. సాయంత్రం వేళ ఒకచోట చేరి ఒక్కేసి పువ్వేసి చందమామ ఒక్క జాములాయె చందమామ... చిత్తు చిత్తుల బొమ్మ...శివుని ముద్దుల గుమ్మ...అందాల బొమ్మ దొరికనమ్మ ఈ వాడలోన అంటూ బతుకమ్మ పాటలతో మహిళలు, యువతులు పిల్లలు హోరెత్తించారు. ఈ బతుకమ్మ వేడుకలకు ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, పుర ప్రముఖులు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి బతుకమ్మ వేడుకలలో పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకలు ముగిసిన అనంతరం బతుకమ్మలను సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు. జిల్లా మహిళ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ, మాజీ ఎంపిపి గుండగాని కవిత రాములుగౌడ్ బతుకమ్మ వేడుకలలో మహిళలతో కలిసి బతుకమ్మలు ఆడారు. బతుకమ్మలు ఆడే సమీప చెరువుల్లో అధికారులు లైటింగ్ సిస్టం ఏర్పాటు చేసి మహిళలు ఇబ్బందులు పడకుండా పలు చర్యలు తీసుకున్నారు. బతుకమ్మ ఆడే ప్రాంగణాలను మట్టితో చదును చేశారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని యువ నాయకురాలు కొడారి లత మల్లేష్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో రాబోవు సర్పంచ్ ఎన్నికలకు మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలో గ్రామ ప్రజలందరికీ త్రాగునీరు ఉచిత సౌకర్యాన్ని కల్పిస్తామని, కులాలకు అతీతంగా చనిపోయిన వ్యక్తి దహన సంస్కారాల కోసం అవసరమయ్యే ఫ్రీజర్ బాక్స్, వైకుంఠ రథం, వాటర్ ట్యాంకర్‌ను ఉచితంగా అందజేస్తామని, ప్రతి ఇంటికి ఇంటి పన్నును మినహా ఇస్తామని, ఎవరైనా చనిపోతే మృతుని కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని, ఏ కుటుంబంలోనైనా ఆడపిల్ల జన్మిస్తే రూ.5వేలు ఆర్థిక సహాయం ఇస్తామని, కుటుంబంలో ఆడపిల్ల పెండ్లికి ఆడపరచు కానుకను అందజేస్తామని, గ్రామంలో వేరువేరు కులాలకు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తామని, నిరుద్యోగ ఆడపడుచుల కోసం నిరంతర 30 కుట్టుమిషన్‌లతో ట్రైనింగ్, టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని, పాఠశాలల అభివృద్ధి కోసం కాలానికి అనుగుణంగా పిల్లలకు పుస్తకాలు, సాంకేతిక పరిజ్ఞానం కోసం అవినీకరణ పరికరాలను ఏర్పాటు చేస్తామని, ముదిరాజ్ ముద్దు బిడ్డలకు చేపలు పెంచుకోవడానికి చెరువులపైన పూర్తి అధికారం కల్పిస్తామని, గ్రామంలో మిగిలి ఉన్న దేవతల గుడిల నిర్మాణంతోపాటు ప్రతి ఏడాది బోనాలు, బతుకమ్మ పండుగలను ఘనంగా నిర్వహిస్తామని, గ్రామంలో అండర్ డ్రైనేశ్వర్ కూడిన సీసీ రోడ్లు పూర్తిచేసి, గ్రామ పరిధిలో నిరంతర బస్తీ దావకాన, గ్రంధాయలం ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

*నాగారం 10 ప్రభాతవార్త*



నాగారం మండల కేంద్రంతో పాటు పరిధిలోని అన్ని గ్రామాలలో గురువారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు నూతన వస్త్రాలు ధరించి భక్తిశ్రద్ధలతో గౌరమ్మను పూజించి రంగురంగుల పూలతో బతుకమ్మలను చేసి చెరువు గట్ల వద్ద బతుకమ్మ పాటలతో గౌరమ్మకు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాతీయ సంబరం బతుకమ్మ

### - సంప్రదాయసిద్ధంగా సద్దుల బతుకమ్మ

*నేరేడుచర్ల అక్టోబర్ 10 ప్రభాతవార్త*

తెలంగాణ జాతీయ సంబరమైన సద్దుల బతుకమ్మను గురువారం సాయంత్రం నేరేడుచర్లలోని శ్రీవిజయదుర్గ ఆలయంలో, అన్నపూర్ణ విశ్వేశ్వరాలయంలో సాంప్రదాయసిద్దంగా మహిళలు జరుపుకున్నారు. బంతి, చామంతి, గునుగు జిల్లేడు, తంగేడు తదితర పూలతో దొంతరు దొంతర్లుగా పేర్చి ఆలయంలోకి గౌరమ్మకు పూజలు చేసి ఒక చోటకు చేర్చి వాటి చుట్టూ లయబద్దంగా తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. అనంతరం గౌరమ్మ పోయి రావమ్మా.. మాతల్లి లక్ష్మిదేవి మళ్లీ రావమ్మా.. అంటూ బతుకమ్మను గంగమ్మ చెంతకు చేర్చారు. అనంతరం మహిళలు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రవీందర్ బందోబస్తు నిర్వహించారు.



# ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలి







**- కలెక్టర్ హనుమంతు కె.జండగే**

**చౌటుప్పల్, అక్టోబర్ 10 పభాతవార్త:** జుప్రభుత్వం పేద ప్రజల కోసం అందిస్తున్న మెరుగైన వైద్యంను అందించేందుకు నిత్యం ఆస ్పత్రుల్లో అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జండగే వైద్యాధికారులకు సూచించారు. చౌటుప్పల్‌లోని కమ్యూనిటి హెల్త్ సెంటర్‌ను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో ఉన్న రోగులతో ముచ్చటించారు. వారికి అందిస్తున్న వైద్య సేవలు, వసతులను అడిగి తెలుసుకున్నారు. ఇన్ పేషెంట్ గదులకు వెళ్లి వారితో సైతం ముచ్చటించారు. ఆస ్పత్రి నిర్వాహణ, పారిశుద్యం, సిబ ్బంది వివరాలను పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు. ఓపి రిజిస్టార్‌ను పరిశీలించారు. ఇన్, ఔట్ పేషెంట్ల రిజిస్టార్‌లను తనిఖీ చేశారు. అనంతరం వార్డుల్లో పర్యటించారు. ఇన్ పేషెంట్లకు సకాలంలో వైద్యం అందిచాలని సూచించారు. ఆస్పత్రిలోని ఫార్మసీని సందర్శించి మందుల స్టాకు వివరాలను పరిశీలించారు. మందుల కొరత లేకుండా చూసుకోవాలన్నారు. సాదారణ ప్రసవాల సంఖ్యను పెంచేలా వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. డయాలసిస్ యూనిట్‌ను సందర్శించారు. వివరాలు తెలుసుకున్నారు. అనతంరం నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆస్పత్రి భవనాన్ని సందర్శించి పరిశీలించారు. త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆస ్పత్రి సూపరిండెంట్ అలివేలు, రాజగోపాల్, దేవేందర్, డిసిహెచ్‌ఎస్ చిన్నా నాయక్ తదితరులున్నారు.

# ఇళ్లకోసం ఎదురుచూపులు

**మొదటి పేజి తరువాయి...**

కొంతమేరకు పూర్తయింది. సదరు ఇళ్లను కూడా పంపిణీ చేయకపోవడంతో ప్రజలు అసంతృప్తి చెందుతున్నారు. ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని దరఖాస్తులను స్వీకరించి నెలలు గడుస్తున్నా నేటికీ ప్రక్రియ ప్రారంభం కాకపోవడంతో ప్రజలు ఆవేదన చెందుతున్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసి లబ్దిదారుల ఎంపిక చేపట్టేందుకు ప్రభుత్వము నిర్ణయించినప్పటికీ సదరు ప్రక్రియ కూడా నేటీకీ ప్రారంభం కాలేదు. దీంతో ప్రజలు ఇళ్ల కోసం కొంతకాలంగా ఎదురు చూస్తున్నారు. నిర్మాణము పూర్తి చేసుకొని నిరుపయోగంగా ఉన్న డబల్ బెడ్‌రూమ్ ఇళ్లను పంపిణీ చేస్తే బాగుంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. గ్రామాల్లో రెండు పడకల గదుల ఇళ్ళ నిర్మాణం ఎంతమేరకు పూర్తయిందో ప్రభుత్వము నివేదికలను తెప్పించుకుంది. మార్గదర్శకాలను కూడా రూపొందించింది. కానీ పంపిణీ మాత్రం జరగలేదు. దసరా నాటికైనా డబల్ బెడ్‌రూమ్ ఇల్లు పంపిణీ చేస్తారని ఆశించిన వారికి నిరాశ ఎదురవుతుంది. ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి చూస్తున్నారు. గత ప్రభుత్వము ఉమ్మడి నల్గొండ జిల్లాలో 17,200 ఇల్లు మంజూరు చేసింది. ఆలేరు, నాగార్జునసాగర్ నియోజకవర్గాలను మినహాయించి మిగిలిన నియోజకవర్గాలలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణము చేపట్టారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తంగా 6,391 ఇళ్ల నిర్మాణము చేపట్టగా సూర్యాపేట నియోజకవర్గంలో మాత్రమే 900 వరకు ఇళ్లను లబ్దిదారులకు పంపిణీచేశారు. మిగిలిన జిల్లాల్లో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా డబల్ బెడ్‌రూమ్ ఇళ్ల పరిస్థితి తయారయింది. నల్లగొండ నియోజకవర్గంలో ఇళ్ల నిర్మాణం చేపట్టి మూడు సంవత్సరాలు గడిచింది. నేటికీ పంపిణీ చేయలేదు. నల్లగొండ పురపాలక సంఘం పరిధిలో కూడా పూర్తిచేసిన ఇళ్లను పంపిణీ చేయలేదు. యాదాద్రి భువనగిరిజిల్లాలో 830 ఇళ్లను నిర్మించగా ఇప్పటికీ ఒక్క ఇల్లు కూడా లబ్దిదారులకు అందజేయలేదు. పలు నియోజకవర్గాల్లో బిల్లులు రాక కాంట్రాక్టర్లు మధ్యలోనే డబల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాన్ని వదిలేసి వెళ్లారు. దీంతో నిరుపయోగంగా ఉన్నాయి. ఇది ఇలా ఉండగా నల్లగొండ జిల్లాలో 8,155 డబల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు కాగా 2,476 ఇల్లు మాత్రమే పూర్తి ఇందులో 190 మందికి ఇల్లు అందజేశారు. నిర్మాణం కావలసినవి, పంపిణీ చేయాల్సి న ఇల్లు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 5,424 ఇల్లు మంజూరు కాగా 3,090 మాత్రమే పూర్తి చేశారు. 1,990 నిర్మాణంలో ఉన్నాయి. కేవలం జిల్లాలో 800 వరకు ఇళ్ల పంపిణీ జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 3,620 ఇల్లు మంజూరు కాగా 829 మాత్రమే నిర్మించారు. ఒక్కరికి కూడా ఇళ్ల పంపిణీ జరగలేదు. ఏళ్ల తరబడి భువనగిరి జిల్లా వాసులు ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నారు. దసార నాటికి కూడా పంపిణీ చేస్తారని ఆశలేదని వారు అంటున్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వర ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. నియోజకవర్గానికి 3,500 ఇల్లు కేటాయించి నిర్మించి ఇస్తామని చేసిన హామీ నేటీకీ అమలు జరగలేదు. ప్రజాపాలనలో దరఖాస్తులను స్వీకరించారు. తప్ప నేటికీ ప్రక్రియను ప్రారంభించలేదు. ఎంత సమయం పడుతుందో అర్ధంకాని పరిస్థితి నెలకొంది. ముందుగా గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వము పేర్కొంది. నేటికి కమిటీలను కూడా నియమించలేదు. దసరా తర్వాత ఇందిరమ్మ కమిటీలను నియమించి ప్రక్రియను వేగవంతం చేస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. జాప్యం జరుగు తుండడంతో ప్రజల్లో అసంతృప్తి పెరుగు తుంది. ఇది ప్రభుత్వానికి కూడా మంచిది కాదు. డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ విషయమై ప్రభుత్వము నేటికీ స్పష్టత ఇవ్వలేదు. డ్రా పద్ధతిని కేటాయిస్తారా మరి ఏమైనా కొత్త విధానాలను రూపొందిస్తారా అనేది తేట తెల్లం కావలసి ఉంది. ఇది ఇలా ఉండగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో ప్రతి సోమవారము ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఎంతోమంది పేదలు ప్రజావాణిలో ఇళ్ల కోసము దరఖాస్తులు కలెక్టర్లకు అందజేస్తున్నారు. రోజు రోజుకు ఇళ్లకు సంబంధించి దరఖాస్తులు పెరుగుతున్నాయి. ఇప్పటికే ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను అన్‌లైన్ చేసిన సంగతి తెలిసిందే ప్రభుత్వం ఇకనైనా ఆలస్యం చేయకుండా నిర్మాణం పూర్తయిన డబల్ బెడ్‌రూమ్ ఇళ్లను పంపిణీ చేయడంతో పాటు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు ప్రక్రియను ప్రారంభిస్తే బాగుంటుందని ప్రజలు, పలు పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**- నైవేద్యాల సమర్పణ - ఆకట్టుకున్న మహిళల పాటలు**

**- వాయనాలు ఇచ్చిపుచుకున్న మహిళలు - ముగిసిన బతుకమ్మ వేడుకలు**

**ప్రభాతవార్త, సూర్యాపేట :** జిల్లాలో సద్దుల బతుకమ్మ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఎంగిలిపూతో ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు సద్దుల బతుకమ్మతో ముగిశాయి. రంగు రంగుల పూలతో నిలువెత్తు బతుకమ్మలను పేర్చారు. సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లోని వివిధ గ్రామాలలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఏ వీధి చూసిన రంగు రంగుల పూలు బతుకమ్మలతో నిండిపోయాయి. మహిళలు, యువతులు, బాలికలు బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. తొమ్మిది రోజులుగా గ్రామాల్లో బతుకమ్మ సంబరాలు కొనసాగుతున్నాయి. ఒకవైపు శరణ్నవరాత్రుల వేడుకలు మరోవైపు బతుకమ్మ పండుగ వేడుకలతో గ్రామాల్లో పండుగ బతుకమ్మ పువ్వులతో నిండిపోయాయి. ఒక్కేసి పువ్వేసి చందమామ ఒక్క జామాయే చందమామ అంటూ మహిళలు పాడిన పాటు ఆకటు కున్నాయి. సద్దుల బతుకమ్మ సందర్భంగా బతుకమ్మకు పెరుగన్నం, కొబ్బరి పొడి, నువ్వులపొడి తదితర సద్దులతో నైవేద్యం సమర్పించారు. పెసర్లను ఉడకబెట్టి అందులో బెల్లం కలిపి ముద్దలుగా తయారు చేశారు. సజ్జ ముద్దలు తయారు చేశారు. సత్తుపిండి, నువ్వులు నైవేద్యంగా సమ ర్పించారు. బతుకమ్మ పండుగ విశిష్టతను, ప్రాధాన్యతను భావితరాలకు అందించేలా మహిళలు కృషి చేస్తున్నారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు,పూజలు చేపట్టారు. సూర్యాపేటలో మహిళలు పలు వార్డుల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కూడా బతుకమ్మ వేడుకలు జరిగియి. కోదాడ, హుజూర్‌నగర్, తుంగతుర్తి నియోజకవర్గాల కేంద్రాలోనవార్డులన్నీ రంగు రంగుల బతుకమ్మలతో నిండిపోయాయి. ఎక్కడచూసినా మహిళలు పాడుతున్న పాటలు పడుతున్న చప్పట్లు వినిపించాయి. అనంతరం చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. బతుకమ్మలను పేర్చిన పేట్లలో నీరు తెచ్చారు. అందులో గౌరమ్మ ఉంచి పాటలు పాడుతూ ఒల లాడించారు. వాయినాలను ఇచ్చుకున్నారు. ఇచ్చినమ్మ వాయనం, పుచ్చుకున్నమ్మ వాయనం అంటు వాయినాలు ఇచ్చుకున్నారు. వెళ్లి రావమ్మ బతుకమ్మ అంటూ బతుకమ్మ వేడుకలను ముగించారు.

# పండుగ వేళ మహిళలు జాగ్రత్త వహించాలి

- ఒంటి మీద నగలు దొంగిలిస్తారు.. జాగ్రత్త

- సిఐ జి.చరమందరాజు



**హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 10 ప్రభాతవార్త** హుజూర్‌నగర్ డివిజన్ లోని అన్ని గ్రామాల మహిళలు దసరా పండుగ సందర్భంగా జాగ్రత్తగా ఉండాలని సిఐ జి.చరమంద రాజు గురువారం తెలిపారు. అపరిచిత వ్యక్తులు గ్రామాల్లో సంచరించి మహిళల ఒంటిపై ఉన్న బంగారు నగలను దొంగిలించుకు పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులుకనపడితే సమాచారం అందించాలని కోరారు. పండుగ ఆనందం కోసం మహిళలు పెద్ద ఎత్తున నగలు ధరించడం దొంగలకు అవకాశం ఇచ్చినట్లు అవుతుందని నగలు ధరించిన మహిళలు ఒంటరిగా ప్రయాణించడం మంచిది కాదని అన్నారు. పట్టణాల్లోని వీధులో ్ల. గ్రామాల్లో కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తే హుజూర్‌నగర్ సిఐ సెల్‌: 8712686012 లేదా డయల్ 100కు కాల్ చేసి వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. బతుకమ్మ, దసరా పండుగ జరుపుకుంటున్న ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# దివంగత నలమాద పురుషోత్తంరెడ్డి దశదిన కర్మకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

- దశదిన కర్మలో పాల్గొని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని పరామర్శించిన నేతలు

**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 10 ప్రభాతవార్త** రాష్ట్ర పౌరసరఫరాలు, భారీ నీటిపారుదల శాఖ మంత్రి తండ్రి దివంగత నలమాద పురుషోత్తంరెడ్డి దశదిన కర్మ హైద్రాబాద్‌లో గురువారం హైటెక్ ్సలో నిర్వహించగా హుజూర్‌నగర్ పట్టణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు భారీగా తరలి వెళ్లి కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని పరామర్శించి తమ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. ఈ కార్య క్రమంలో మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ అల్లం ప్రభాకర్‌రెడ్డి, ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాము ల రామిరెడ్డి, నారపురాజు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ గొట్టె వెంకట రామయ్య, ఈడ్పుగంటి సుబ్బారావు, అజీజ్‌పాషా, కస్తాల శ్రావణ్‌కుమార్, గల్లా వెంకటేశ్వ ర్లు, ముశం సత్యనారాయణ, ఎం.ఎ.అబ్దుల్ మజీద్, సమ్మెట సుబ్బరాజు, ముక్కంటి, పాలకూరి లాలు, పల్లె క్రాంతి, నాగరాజు, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# పోయి రావమ్మా మా తల్లి బతుకమ్మ..మళ్లీ రావమా సద్దుల బతుకమ్మ

*మిర్యాలగూడ, అక్టోబర్ 10 ప్రభాతవార్త*



దసరా ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు మహిళలు జరుపుకున్న బతుకమ్మ వేడుకలు గురువారంసద్దుల బతుకమ్మతో ముగిశాయి. వర్షం కురిసినప్పటికీ మహిళలు రంగురంగుల పూలతో అందంగాబతుకమ్మలను పేర్చి ఒక్క చోట చేర్చి సంప్రదాయరీతిలో పాటలు పాడి వేడుక జరుపుకున్నారు. పోయి రావమ్మ మా తల్లి బతుకమ్మ..మళ్లీ రావమ్మా సద్దుల బతుకమ్మ అంటూ నీటితో వదిలారు. పట్టణంలోని ప్రభుత్వం జూనియర్ కళాశాల, ఇందిరమ్మకాలనీ, బంగారుగడ్డ, ఎన్ఎస్పి క్యాంపు,హౌసింగ్‌బోర్డు, సీతారాంపురం, గీతామందిరంతో పాటు పలు కూడళ్లలో మహిళలు ఉత్సాహంగా బతుకమ్మ అడారు. అనంతరం పట్టణంలోని గాయత్రినగర్‌లో ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి ప్రత్యేకంగా బతుకమ్మను పేర్చడంతో పలువురిని అకట్టుకుంది. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా తెలంగాణలో బతుకమ్మ



పండుగ నిలుస్తుందన్నారు. అదే విధంగా పట్టణంలోని ఇందిరమ్మకాలనీ 6వ వార్డులో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.6వ వార్డు ఇందిరమ్మకాలనీ లే అవుట్-3 రేషన్‌షాపు కూడలిలో..లేఅవుట్ 1 కమ్యూనిటీహాల్ పార్క్‌లో వార్డు కౌన్సిలర్ సాధినేని స్రవంతిశ్రీనివాస్‌రావు అధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. అదే విధంగా పట్టణంలోని ఈదులగూడెంలో శ్రీదుర్గానాగలింగేశ్వర శ్రీసహిత అయ్యప్పస్వామి గుడి ముందు బతుకమ్మ సంబరాలను బతుకమ్మ అర్గనైజర్ చిమట శ్రీనివాస్‌యాదవ్ అధ్వర్యంలో నిర్వహించారు. బతుకమ్మలను పేర్చిన మహిళలందరికి దాత జొన్నలగడ్డ సాయియాదవ్ సహకారంతో బహుమతులను శ్రీనివాస్‌యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కమిటి సభ్యులు లింగరాజుయాదవ్, బొడ్డు శివయాదవ్, గంధం శ్రావణ్‌యాదవ్, సాయియాదవ్, మణియాదవ్,శివ, సాయి, సాయికిరణ్‌యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, వెంకటేష్, చిమట శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

*వేములపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త*



వేములపల్లి మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మ పండుగను మహిళలతో కలిసి మాజీ వైస్ఎంపిపి పాదూరి గోవర్ధన గురువారంఘనంగా నిర్వహించారు. అదే విధంగా మండల పరిధిలోని శెట్టిపాలెం,మొల్కపట్నం, రావులపెంట, సల్కునూర్, అమనగల్లు, బుగ్గబావిగూడెం, అన్నపరెడ్డి గూడెంగ్రామాల్లోని మహిళలు తీరుతీరు పూలను సేకరించి బతుకమ్మలను పేర్చి జానపద గేయాలను పాడుతూ అడుతూ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చల్లభట్ల చైతన్య, విజయ, నిర్మల, విజయలక్ష్మి, రాధ, మహిళలు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## బుంగకు మరమ్మతులు చేపట్టి నీటి వృధాను అరికడుతాం

### - ఎన్ఎస్పీ ఏఈ కె.రాజేశ్వరి

*నేరేడుచర్ల అక్టోబర్ 10 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న చెరువు కట్టకు మరమ్మతులు చేపట్టి నీటి వృధాను అరికడుతామని ఎన్ఎస్పీ ఏఈ కె.రాజేశ్వరి తెలిపారు. పెంచికల్‌దిన్న ఊర చెరువు అలుగు పక్కన బుంగ పడి నీరు మొత్తం వృధా అవుతుందని సొసైటి సభ్యులు చేసిన అభ్యర్దన మేరకు గురువారం పరిశీలించారు. ఇటీవల చెరువు అలుగు ప్రక్కన బుంగ పడి పెద్ద ఎత్తున నీరు మొత్తం వృధాగా పోతుండటంతో సొసైటి సభ్యులు తాత్కాలికంగా ఇసుక బస్తాలతో మరమ్మతులు చేపట్టామని సొసైటిసభ్యులు ఆమె దృష్టికి తీసుకు వెళ్లగా ఉన్నతాధికారులకు తెలిపి వెంటనే చర్యలు చేపడుతామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార ్యక్రమంలో సొసైటి సభ్యులు యామగాని లచ్చయ్య, సరికొండ నాగయ్య, ఇంజమూరి వెంకటయ్య, యడవెల్లి వెంకటకృష్ణ, రాములు, నాగేశ్వరరావు, రైతు శాఖమూరి రాముపాల్గొన్నారు.



## పోలీస్ కస్టడీకి తహసిల్దార్ వజ్రాల జయశ్రీ

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 10 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్‌లో తహసిల్దార్‌గా పని చేసిన కాలంలో భూ కుంభ కోణంతోపాటు రైతుబంధు నిధులు అక్రమంగా పొందిన కేసులో అరెస్ట్ అయిన అనుముల తహసి ల్దార్ వజ్రాల జయశ్రీని కాగా భూమి అక్రమంగా ఇతరుల పేరు మీదుగా మార్పుతోపాటు రైతుబంధు నిధులు రూ. 14 లక్షల 63 వేలు అక్రమంగా స్వాహా చేసిన కేసులో బుధవారం హుజూర్‌నగర్ పోలీసులు తహసిల్దార్ వజ్రాల జయశ్రీని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా హుజూర్‌నగర్ సిఐ జి.చరమందరాజు భూ కుంభకోణంతోపాటు ఇతర నేరాల విషయంలో మరింత పూర్తి స్థాయి సమాచారం తెలుసుకునే విషయంలో జయశ్రీని 5 రోజుల పోలీస్ కస్టడీకి అప్పగించాలని కోర్టులో పిటిషన్ వేసి కోరగా కస్టడీకి అనుమతితోపాటు శుక్రవారం ఉదయం 8.30 నుండి సాయంత్రం 5.30గం.ల వరకు అనుమతి ఇస్తూ న్యాయమూర్తి ఆదేశాలిచ్చారు. అయితే ఈ కేసులో బెయిల్ కోసం నిందితురాలు వజ్రాల జయశ్రీ వేసిన బెయిల్ పిటిషన్‌ను సోమవారానికి వాయిదా వేస్తూ న్యాయమూర్తి ఆదేశాలు ఇవ్వడం గమనార్హం.

## ఘనంగా భగత్ జన్మదిన వేడుకలు

*త్రిపురారం,10అక్టోబర్,ప్రభాతవార్త:*

నాగార్జున సాగర్ మాజి శాసన సభ్యులు ,బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ నోముల భగత్ కుమార్ జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలో



పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి పేదలకు పండ్లు ,మిఠాయిలు పంపిణి చేశారు.అనంతరం ఏఎంసి మాజి చైర్మన్ కామర్ల జానయ్య,పెద్దదేవులపల్లి పాక్స్ వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకన్నయాదవ్‌లతో కలిసి మాట్లాడుతూ పార్టీ శ్రేణులు ,కార్యకర్త లు,నా యకులు ప్రజా సంక్షేమం కొరకు సామాజిక సేవా కార్యక్రమాలు చే పట ్టాలన్నారు.ఈ కార్యక్రమంలో రాయనబోయిన వెంకన్నయాదవ్, జంగిలి శ్రీనివాస్, బైరం కృష్ణ,దస్తగిరి, శ్రీనివాస్‌రెడ్డి,దైద రవి, యాదయ్య, నగిరి శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి,శంకర్,తదితరులు ఉన్నారు.

## మిర్యాలగూడ వార్త

## అమ్మలగన్నయమ్మ దుర్గమ్మ

### - దురమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు

*నేరేడుచర్ల అక్టోబర్ 10 ప్రభాతవార్త*



లోక కళ్యాణార్దం దుష్ట శిక్షణ చేసిన దుర ్గమ్మ అలంకరణలో శరన్నవరా త్రి మహోత్సవాల్లో 8వ రోజు నేరేడుచర్లలోని శ్రీవిజయదుర్గ ఆలయం, అన్నపూర్ణ విశ్వేశ్వరఆలయంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఆలయ పూజారులు మొలుగు శ్రీనివాసాచార్యులు, ఉగ్రదండి శివప్రసాదశర్మల ఆధ్వర్యంలో అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దుర్గాష్టమిని మహా అష్టమి అని కూడా పిలుస్తారు. దుర్గాదేవిని ఆరాధిస్తూ జరుపుకునే నవరాత్రి ఉత్సవాలలో 8వ రోజు దుర్గాదేవిగా అలంకరిస్తారు. దుర్గామాత దుర ్గముడు అనే రాక్షసుడిని సంహరించినందున భక్తులు దుర్గాష్టమిగా జరుపుకుంటారు. పలువురు ఆయుధపూజను కూడా చేస్తారు. దుర్గాదేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ విజయదుర్గ ఆలయంలో ఆలయ కమిటి చైర్మన్ కొణతం ఆదిరెడ్డి, అధ్యక్షుడు కొణతం చిన వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగండ్ల శ్రీధర్, కోశాధికారి రాచకొండ్చ రామ్మోహన్‌రావు, ఉపాధ్యక్షులు కె.సూరిబాబు, సభ్యులు కొణతం కృష్ణారెడ్డి, కట్ట గణేష్‌రెడ్డి, ఆరె కృష్ణారెడ్డి, కొణతం రామ్‌రెడ్డి, నారపురాజు రాము, ఆకారపు వెంకటేశ్వర్లు, అన్నపూర్ణవిశ్వేశ్వర ఆలయంలో ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఘనంగా సాయినాధుని పల్లకీ సేవ ఉత్సవం

*మేళ్లచెరువు అక్టోబర్ 10 ప్రభాతవార్త*

స్తానిక శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీ సేవల ఉత్సవం, అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, అన న్నప్రసాద విత రణ, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో వేద పండితులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేసిన రాక్స్ యూత్ అసోసియేషన్

*రాజాపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త:*



రాజాపేట మండల కేంద్రంలో దేవిశ్రీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేశారు. వివేకానంద, పొట్టి శ్రీరామలు విగ్రహాల కూడలి వద్ద ఏర్పాటు చేసిన దుర్గా అమ్మవారు భక్తులకు సరస్వతి మాత అలంకారంలో భక్తులకు దర్శనమివ్వగా విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పూజారి చలివేదుల రాజేశ్వరి శర్మ విద్యార్థులకు అమ్మవారి ఆశీస్సులు అందజేశారు. రాక్స్ యూత్ సభ్యులు విద్యార్థులకు ప్రోత్సహకంగా నోట్ పుస్తకాలు అందజేసి, విద్యలో రాణించాలని ఉన్నత చదువులు చదివి సరస్వతి అమ్మవారి కటాక్షంతో జీవితంలో స్థిర పడిపోవాలని ఆశించారు.

# ఘనంగా చండీహోమం

**..హోమంలో పాల్గొన్న 51 మంది మాలధారన స్వాములు**

**దుర్గాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు**

**శ్త్రాసోక్తంగా పూజలు నిర్వహించిన పురోహితులు సత్యనారాయణ శర్మ**

*పెన్‌పహాడ్,10అక్టోబర్,ప్రభాతవార్త:*



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని లింగాల గ్రామంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ఆలయకమిటీ చైర్మన్ కేసిరెడ్డి కోటిరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు,ఆలయ అర్చకులు ఇరువంటి సత్యనారాయణ శర్మ చేతులమీదుగా గురువారం చండీహోమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో అమ్మవారి నవరాత్రోత్సవాల్లో మాలధారణ చేసిన 51మంది స్వాములు హోమంలో పాల్గొన్నారు.పురోహితులు సత్యనారాయణ శర్మ శాస్త్రోక్తంగా నిర్వహించిన హోమం, మంత్రోచ్ఛరణ గ్రామంలో మారుమ్రోగింది.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నేరేడుచర్ల గ్రామానికి చెందిన వెన్న జగదీశ్‌రెడ్డి నవ్య దంపతులు 15వేల రూపాయల విలువ చేసే బంగారు ముక్కుపుడకను, లింగాల గ్రామానికి చెందిన సుంకరి సురేష్ మౌనిక దంపతులు 16 వేలు విలువచేసే బంగారు కళ్లను తమ మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి అలంకరించడానికి స్థానిక ఆలయ అర్చకులు సత్యనారాయణ శర్మకు అందించారు.గత సంవత్సరం అమ్మవారికి అలంకరించిన చీరలను బుధవారం రాత్రి వేలం పాట ద్వారా వేలం పాడిన భక్తులు వాటిని దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ నల్లపు వెంకటేశ్వర్లు, కార్యదర్శి మామిడి అరవిందు, సలహాదారులు మామిడి శ్రీనివాస్, కోశాధికారి ఏసురాజు ,దుంగయ్య,మాలధారణ స్వాములు, భక్తులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

*త్రిపురారం,10అక్టోబర్,ప్రభాతవార్త:*



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన పూల పండుగ బతుకమ్మ వేడుకలను గురువారం మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ఆటపాటలు, నృత్యాలతో సాంప్రదాయబద్దంగా ఆనందోత్సవాలమద్య ఘనంగా నిర్వహించారు.ప్రకృతిని ఆరాధిస్తూ ,పూలను పూజిస్తూ మన సంస్కృతిని ప్రతిబింబించే ఈ వేడుకల సందర్భంగా తీరొక్క పూలతో ఆకర్షణీయంగా బతుకమ్మలను పేర్చి ఇటిల్లిపాది సుఖశాంతులు , ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించాలని వేడుకున్నారు.మండల పరిషత్ కార్యాలయంలో: బతుకమ్మ సంబరాల్లో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ గాజుల ప్రమీల,ఏపిఎం ఎస్ అశోక్ కుమార్‌ల ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ , మండల పరిషత్ ,ఐకెపి సిబ్బంది బతుకమ్మ వేడుకలను ఆటపాటలతో ఆనందోత్సవాల మద్య ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపివో నారా బత్తోజు సుధీర్ కుమార్, మండల సమైక్య మహిళా అధ్యక్షులు , కోశాధికారి పడిశేల మంగమ్మ, లక్ష్మి,కార్యాలయ పర్యవేక్షకులు అలుగుపల్లి దయాకర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరధ్వాజ్, లక్ష్మి,ఆరిఫా,స్థానిక తాజామాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, సిసి హేమానాయక్, అలివేలు, రేణుక, కలకొండ శివ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**దూపహాడ్‌లో అబ్బుర పరిచిన సంబరాలు**

**ముగిసిన పూలపండుగ**

*పెన్‌పహాడ్,10అక్టోబర్,ప్రభాతవార్త:*



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక , తెలంగాణ మహిళల ఆత్మను ప్రతిబింబించే ఒక ప్రత్యేక ఉత్సవం ,9రోజుల పూలపండుగ ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై దుర్గాష్టమి రోజున గురువారం సద్దుల బతుకమ్మతో ముగిసింది.ధూపహాడ్ గ్రామంలో నిర్వహించిన బతుకమ్మసంబరాలు అబ్బురపరిచాయి.గ్రామానికి చెందిన ప్రముఖ నాయకులు దొంగరి జనార్ధన్, దొంగరి నాగరాజు,పత్తిపాక వెంకటేశ్వర్లు సహకారంతో గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షులు దొంగరి సైదులు ఆధ్వర్యంలో బతుకమ్మను పేర్చి ప్రతి మహిళకు ప్రత్యేక కానుకగా చీరను బహుమతిగా పంపిణి చేశారు.ఈ సద్దుల బతుకమ్మ మిగతా బతుకమ్మలకంటే భిన్నంగా, వీలైనంత పెద్దగా వివిద రకాల పూలతో పెద్ద బతుకమ్మ,చిన్న బతుకమ్మను పేర్చి పసుపు కుంకుమలతో గౌరమ్మను చేసి పూజిస్తారు. చివరగా గౌరమ్మను మహిళలు ముఖానికి రాసుకుంటారు.ఈ పండుగను మహిళలు ఎంతో ఇష్టంతో సంతోషంగా జరుపుకుంటారు.ఈ పండుగ ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని సూచిస్తుందని, మన సాంప్రదాయాన్ని భవిష్యత్ తరాలకు అందించేలాముందుకు తీసుకెళ్లాలని గ్రామ పెద్దలు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ముత్యాలమ్మ కట్టవద్ద మహిళలందరూ తాము ఎంతో అందంగా పేర్చిన బతుకమ్మలను మేళతాళాలీతో ఊరేగింపుగా తీసుకువచ్చి ఒక చేర్చారు.అనంతరం పురోహితులు ఇరువంటి విజయకృష్ణ శర్మచే గౌరమ్మకు పూజలు చేయించారు.గ్రామంలో మహిళలందరూ ఒక చోట కలవడంతో కలవడంతో సందడి నెలకొంది.ఒకరికొకరు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం గ్రామ పంచాయతీవారు ఏర్పాటు చేసిన బతుకమ్మ పాలకు అనుగుణంగా కోలాటాలతో నృత్యాలు చేసి మురిసిపోయారు.తదుపరి బతుకమ్మలను ముత్యాలమ్మ చెరువులో వదిలిపెట్టి బతుకమ్మ మా బ్రతుకులంతా చల్లగా చూడాలని కోరుకుంటూ ఇండ్లకు చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## తూనికలు కొలతలలో మోసాలను అరికట్టాలి

**-జిల్లా తూనికల కొలతల అధికారి**

**కందగట్ల వెంకటేశ్వర్లు**

*మోటకొండూర్ ప్రభాతవార్త:*



తూనికలు కొలతలలో మోసాలు అరికట్టాలని జిల్లా తూనికల కొలతల అధికారి కందగట్ల వెంకటేశ్వర్లు తెలిపారు. మండల కేంద్రంలో శ్రీ సాయి ఫిల్లింగ్ స్టేషన్ పెట్రోల్ పంపులు గురువారం తనిఖీలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆలేరు పరిసర గ్రామాలలో పెట్రోల్ పంపులు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, పత్తి మిల్లులు తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో వ్యాపారస్తులు రైతులను కాంటాలతో కొలతలలో తేడాలు నిర్వహిస్తూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా తప్పుడు తూకాలు నిర్వహించినట్లు తెలిస్తే తమ దృష్టికి తెస్తే రెండు సంవత్సరాలు జైలు శిక్ష ఊహిస్తున్నట్లు హెచ్చరించారు.

## సూర్యాపేట వార్త

## పోలీస్ స్టేషన్‌కు బల్లలు బహూరణ

*నూతనకల్,10అక్టోబర్,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన తుంగతుర్తి మార్కెట్ కమిటి మాజి డైరెక్టర్ గాజుల తిరుమల్‌రావు మండల పోలీస్ స్టేషన్‌కు గురువారం బల్లాలు బహుకరించారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్యయాదవ్, హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

*నూతనకల్,10అక్టోబర్,ప్రభాతవార్త:*



మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.రంగురంగుల పూలను కోసుకవచ్చి బతుకమ్మలను పేరుఛ్చి గౌరీమాతను ఇంట్లో నెలకొల్పి అనంతరం ఊరేగింపుగా బతుకమ్మలను తీసుకొని కాలాటాల నడుమ , భజనలు చేసూనత ఉయ్యాలలు ఊగుతూ బతకమ్మ ప్రాంగణానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా మహిళలందరూ ఒక్కచోట చేరి సామూహిక నృత్యాలు చేస్తూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే పాటలు పాడుతూ ఆటలు ఆడారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.బతుకమ్మ ప్రాంగణం వద్ద అధికారులు అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, మాజి సర్పంచ్‌లు,మాజి ఎంపిటిసిలు, యువజనసంఘాల నాయకులు ,గ్రామ పెద్దలు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## సాబాది వెంకటాద్రి మృతి పట్ల ఎమ్మెల్యే సంతాపం

*నూతనకల్,10అక్టోబర్,ప్రభాతవార్త:*



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకులు సాబాది వాసుదేవరెడ్డి తండ్రి సాబాది వెంకట్‌రెడ్డి అనారోగ్యంతో గురువారం మృతి చెందగా తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ వెంకట్‌రెడ్డి మృతదేహంపై జెండాను కప్పి పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళ వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వెంకట్‌రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి,తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి,జిల్లా నాయకులు కట్ట మల్లారెడ్డి, పన్నాల మల్లారెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, సుధీర్‌రెడ్డి, బద్రి గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# పూర్ణగిరిలో దేవాలయంలో హుండీ దొంగతనం

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*
భువనగిరి మండలంలోని నమాత్ పల్లి గ్రామంలో గల పూర్ణగిరి స్వయంభు శ్రీ సుదర్శన లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు హుండి దొంగతనానికి పాల్పడ్డారు. హుండీ పగలగొట్టి డబ్బులు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. ఇదే ఆలయంలో గతంలో నాలుగు సార్లు దొంగతనాలు జరిగినట్లు సమాచారం తరచుగా జరుగుతుండడంతో భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని, ఇప్పటికైనా దేవాదాయ శాఖ వారు స్పందించి నైట్ వాచ్మెన్‌ను ఏర్పాటు చేయాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. దాతలు ముందుకొచ్చి సీసీ కెమెరాలు నిర్వహించాలని భక్తులు కోరుతున్నారు. ఏది ఏమైనా ఇలాంటి దొంగతనాలు జరగకుండా పోలీసులు దొంగతనానికి పాల్పడుతున్న వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు, భక్తులు కోరుతున్నారు. ఆలయ పూజారి



పవన్ కుమార్ శర్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

## మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా చిప్పలపల్లి మరియమ్మ

*గుండాల ప్రభాతవార్త:*
తెలంగాణ జన సమితి మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా చిప్పలపల్లి మరియమ్మను నియమిస్తూ తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ నియామ ఉత్తర్వులు జారీ చేశారు. 1200 మంది బిడ్డల త్యాగాలను మదిలో తలుచుకొని గత 12 సంవత్సరాలుగా నాడు జేఏసీ చైర్మన్ నుండి నేడు తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులుగా శాసన మండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం అడుగుజాడల్లో నడుస్తూ కార్యకర్త నుండి నేడు రాష్ట్ర కమిటీకి చేరిన తెలంగాణ జన సమితి పార్టీ సంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చిప్పలపల్లి మధు సతీమణి చిప్పలపల్లి మరియమ్మను తెలంగాణ జన సమితి పార్టీ మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా ప్రొఫెసర్ కోదండరాం



నియమించడం పట్ల స్థానికంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరియమ్మను నియమించి ప్రొఫెసర్ కోదండరాంకు, రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మక్కకు, బ్రదర్ హైదరాబాద్ పార్టీ అధ్యక్షులు నరసన్నకు చిప్పలపల్లి మధు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గొప్ప మానవతా వాది రతన్ టాటా

### -యువతకు ఆదర్శంగా నిలిచిన పారిశ్రామిక దిగ్గజం

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*
పారిశ్రామిక దిగ్గజం, గొప్ప మానవతా వాది రతన్ టాటా చిరస్మరణీయుడు, ఆయన మరణం దేశానికి తీరని లోటు అని సామాజిక కార్యకర్త కొడాలి వెంకటేష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద రతన్ టాటా ఫోటోకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామాజిక ఉద్యమ నాయకులు బట్టు రామచంద్రయ్య మాట్లాడుతూ.. రతన్ టాటా జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని పరిశ్రమలను నెలకొల్పాడని, కరోనా కాలంలో ఎందరో అభాగ్యులను ఆదుకున్న గొప్ప మానవతా వాది రతన్ టాటా అని ఆయన అన్నారు. సుమారు 40 కంపెనీలకు యజమానిగా ఉంటూ,



లక్షలాది మంది కార్మికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని, బ్రిటిష్ వారి కంపెనీలను కొనుగోలు చేసి వారినే కార్మికులుగా నియమించి మన దేశ ప్రతిష్టను ఉన్నత స్థానంలో నిలిపారని అన్నారు. ఈ సంతాప కార్యక్రమంలో సామాజిక ఉద్యమ నాయకులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యం

*ఆలేరు ప్రభాతవార్త:*
ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యమని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. గురువారం 6వ వార్డు బహదూర్ పేట న్యూ శాంతి నగర్ ( బేడా బుడిగ జంగాల కాలనీ )లో పడతం యాదగిరి ఇంటి నుండి కమ్యూనిటీ హాల్ వరకు ఎస్‌డిఎఫ్ రూ.5లక్షల ఎస్‌డిఎఫ్ నిధులతో సీసీ రోడ్డును కొబ్బరికాయ కొట్టి శంకుస్థాన చేసి ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ 6వ వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, అంగడి ఆంజనేయులు, వట్టిపల్లి సిద్దిరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కూళ్ల నర్సింహులు, వట్టిపల్లి సిద్దిమల్లయ్య, కూళ్ల సిద్దులు, పల్లె శ్రీనివాస్, చిన్నం యాదగిరి, కూళ్ల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వాయనాల పంపిణీ

*ఆలేరు ప్రభాతవార్త:*



ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసిన వాయనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోనే బతుకమ్మ పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఐవైద్యులు డాక్టర్ కే.ప్రభాకర్, రామకృష్ణ విద్యాలయ ప్రిన్సిపాల్ బండి రాజుల శంకర్, బాపు రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకవరం మోహన్ రావు, కౌన్సిలర్ గుత్తా శమంత రెడ్డి, సీనియర్ జర్నలిస్టు తిరునగరి శ్రీనివాస్, ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ మహమ్మద్ ఖుర్షీద్ పాషా, బాబు, పరశురాములు, జానకి, మున్నీ, సోనీ, లావణ్య, ఇర్ఫాన్, చోటు, మహేందర్, భాను, సాయి రామ్, వెంకటేష్, రమేష్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యాద్రాద్రి భువనగిరి వార్త

## పాడి రైతుల సంక్షేమమే ధ్యేయం

### -చైర్మన్ సందిల భాస్కర్‌గౌడ్

*రాజాపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త :*



రాజాపేట పాల సొసైటీ పాడి రైతులకు బతుకమ్మ పండుగ సందర్భంగా గురువారం చీరలను పంపిణీ చేశారు. పాల సొసైటీ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా పాడి రైతుల ప్రోత్సాహం కోసం చైర్మన సందిలా భాస్కర్‌గౌడ్ తన సొంత డబ్బుతో చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్‌లు కాకల ఉపేందర్, చర్మలపల్లి లక్ష్మణ్,దోమల బాల పోశయ్య, సట్టు తిరుమలేష్, దాచేపల్లి రాజు, గాండ్ల నర్సింగరావు, సంస్థ డైరెక్టర్లు అమ్మపురం పద్మ, గుర్రం విజయలక్ష్మి, మేక మల్లేశం, చిగుళ్ళ సిద్దులు, మేక రమేష్, కోయ యాదగిరి, ఎర్గోకుల మల్లేష్, చలమలపల్లి నాగరాజు, సెక్రటరీ పూస రాజు, ఎర్రగోకుల కనకరాజు, పాడి రైతులు పాల్గొన్నారు.

## టీచర్ ఉద్యోగం సాధించిన ఆటో డ్రైవర్

*రాజాపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త :*



సంకల్పం, పట్టుదల ఉంటే ఏమైనా సాధించవచ్చునని మరోసారి దండే రామ్మూర్తి ద్వారా రుజువయింది. రాజాపేట మండలం సింగారం గ్రామానికి చెందిన దండే రామ్మూర్తి పదవ తరగతి వరకు చదివి పేదరికంతో పై చదువులు చదవలేక ఆటో డ్రైవర్‌గా నాలుగు సంవత్సరాలు పనిచేశారు. చదువు విలువ తెలుసుకొని ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ ఇంటర్ పూర్తి చేసి ఒక కంపెనీలో ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ డిగ్రీ డిస్టేన్స్‌లో పూర్తి చేసి, బీఈడి పూర్తి చేసి ప్రైవేట్ స్కూల్ టీచర్‌గా పనిచేస్తూనే ఎంఏ తెలుగు, ఎంఫిల్, తెలుగు యుజిసి - నెట్, సెట్‌లో అర్హత సాధించి ఆలేరు బీసీ గురుకుల పాఠశాలలో టీజీటీగా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఎంపికై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు (లాంగ్వేజ్ పండిట్ తెలుగు)గా అపాయింట్మెంట్ ఆర్డర్ తీసుకున్నాడు. చదువుపైన ఇష్టం ఉంటే జీవితం కష్టం కాదు అని దండే రామ్మూర్తి నిరూపించారు. ఎందరికో ఆదర్శంగా నిలిచాడు. ఆయనను పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

## డప్పులు పంపిణీ చేసిన బీజేపీ శాఖ

*రాజాపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త :*
విజయదశమి సందర్భంగా భారతీయ జనతా పార్టీ రేణికుంట గ్రామశాఖ ఆధ్వర్యంలో గురువారం దళిత సోదరులకు (డప్పు కళాకారులకు) బీజేపీ రాష్ట్ర నాయకులు ఏసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి డప్పులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ ఉప సర్పంచ్ బూరుగు శేఖర్‌రెడ్డి, భారతీయ జనతా పార్టీ మండల ఉపాధ్యక్షులు శ్రీధర్, యువ మోర్చా మండల ఉపాధ్యక్షులు ఐరేని శ్రీధర్, బూత్ అధ్యక్షులు బండి సిద్దులు, రేగొండ మాధవులు, బోళ్ల లక్ష్మారెడ్డి, కొర్కొప్పుల అంజయ్య, బూరుగు రాంరెడ్డి, గుర్రం మల్లయ్య, సిలివేరు ఆంజనేయులు, శ్రీరాములు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, దళిత సోదరులు పాల్గొన్నారు



# శ్రీదుర్గాదేవి సన్నిధిన వైభవంగా సామూహిక కుంకుమార్చనలు




**మేళ్లచెరువు అక్టోబర్ 10 ప్రభాతవార్త**

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీగోదాభూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియా నగర్‌లో వేంచేసియున్న శ్రీ కోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో గురువారం దసరా నవరాత్రుల ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా అమ్మవార్లను అన్ని రకాల పూలతో దుర్గాదేవిగా గొప్పగా అలంకరించారు. సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, పారాయణములు, అభిషేకములు, హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు, పలు సాంస్కృతిక కార్య క్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. అమ్మవారికి పాయసము, చింతపండు పులిహోర, పలు రకాల తీపి పదార్ధాలను ఆరగింపు చేసి భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, బొర్రా రాజగోపాలం, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవశివాచార్యతోపాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 10 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణంలోని కనకదుర్గమ్మదేవి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. 8వ రోజు గురువారం స్వయంభు శ్రీకనక దుర్గ అమ్మవారు నిజరూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, నరగిరినాధుని దత్తవిష్ణు మోహనవంశీలుతెల్లవారుజామున అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, అష్టోత్తర శతనామావళి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10 గం.లకు లక్ష కుంకుమార్చన పూజలు వేద పండితులు కల్వకొలను పురుషోత్తమశర్మ, పోకబత్తిని ఫల్గుణశర్మల ఆధ్వర్యంలో వైభవంగా జరిపారు. అధిక సంఖ్యలో మహిళ భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం దేవాలయంలో భక్తుల కొరకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సిఐ చరమందరాజు ప్రారంభించారు. అన్ని దానాల్లోకెల్లా గొప్ప దానం అన్నదానం అన్నారు. అమ్మవారి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గ సేవా సమాజం సభ్యులు బాచిమంచి కొండయ్య, చంద్రం, గుండా ఫణికుమారి, చిట్యాల అమర్‌నాధరెడ్డి, మహిళ భక్తులు పాల్గొన్నారు.



## 5వ వార్డులో అన్నదాన కార్యక్రమం

**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 10 ప్రభాతవార్త**



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని 5వ వార్డు విద్యానగర్‌లో శ్రీకనకదుర్గ అమ్మవారి ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కనకదుర్గ అమ్మ వారి విగ్రహం వద్ద అమ్మవారిని కనకదుర్గమ్మ రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు, పారాయణములు గురువారం నిర్వహించారు. అలాగే మండపం వద్ద 2వేల మందికిపైగా భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి ప్రారంభించి వారు మాట్లాడుతూ అన్ని దానాల్లో గొప్పదానం అన్నదానం అన్నారు. ఇంత పెద్ద ఎత్తున భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కమిటి సభ్యులను వారు అభినందించారు. అమ్మవారి దయతో ప్రజలందరు సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ యరగాని గురవయ్యగౌడ్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ ఎరగాని శ్రీనివాస్, న్యాయవాదులు కుక్కడపు బాలకృష్ణ, శేగ్యం శ్రీను, ఎరగాని సురేష్, పిండిపోలు కోటేశ్వరరావు, పల్లపు వెంకటేశ్వర్లు, చిరుమామిళ్ల సుధీర్, చేపూరి నర్సింహారావు, షేక్ అనిఫ్, కృష్ణ, జెఎస్‌డి సైదులు, జయలక్ష్మి, హిమబిందు, కమిటి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి అలంకారంలో అమ్మవారి దర్శనం

**రాజాపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త :**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారు దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా రాజాపేట మహాత్మగాంధీ విగ్రహం సమీపంలో ఏర్పాటు చేసిన అమ్మవారి వద్ద పలువురు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి అలంకార విశిష్టతను పూజారి తెలియజేశారు. ఈ కార్యక్రమం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో కొనసాగింది.

## టీచర్ ఉద్యోగం పొందిన అరుణ

**- పేదరికాన్ని జయించి ఉద్యోగం సాధించిన అరుణ**

**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 10 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ పట్టణంలోని గోవిందపురంకు చెందిన దేవిశెట్టి అరుణ 2024 డిఎస్సిలో ఎస్‌జిటి టీచర్‌గా ఎంపికైంది. హైద్రాబాద్‌లోని ఎల్‌బి.స్టేడియంలో ప్రభుత్వం డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు ఇచ్చిన నియామకపత్రాన్ని ఆమె బుధవారం అందుకున్నారు. పట్టణానికి చెందిన సుతారి మేస్త్రీ దేవిశెట్టి వెంకన్న, పార్వతిల కుమార్తె అయిన అరుణ పేద కుటుంబానికి చెందినది. చిన్నప్పటి నుండి కష్టపడి చదివిన అరుణకు 8 సంవత్సరాల కిందట వివాహం జరగ్గా భర్త కుటాల శ్రీనివాస్‌ప్రోత్సాహంతో బీఈడి పూర్తి చేసి టెట్‌లో క్వాలిఫై కావడంతోపాటు డీఎస్సీలో మెరిట్ సాధించి ఉద్యోగానికి ఎంపికైంది. ఉద్యోగం సాధించిన అరుణను కాలనీవాసులు, స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

## వేపలసింగారంలో బతుకమ్మ సంబరాలు

**హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 10 ప్రభాతవార్త**

మండలంలోని వేపలసింగారంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవాల్లో సుమారు 500 మందికిపైగా మహిళలు బతుకమ్మ పాటలతో అడి పాడి ఉత్సాహంగా ఉత్సవాల్లో పాల్గొన్నారు. ప్రధాన ఆకర్షణగా జబర్దస్త్ ఆర్టిస్టులైన వినోదిని, మోహన, శాంతిస్వరూపలను ఈ ఉత్సవాలకు ఆహ్వానించగా కార్యక్రమంలో ఆర్టిస్టులు పాల్గొని నృత్యాలు చేయడంతోపాటు పాటలు, కామెడి చేసి గ్రామస్తులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి, సారెడ్డి భాస్కర్‌రెడ్డి, నందిరెడ్డి సైదిరెడ్డి, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# హుజూర్ నగర్ వార్త

## వైభవంగా సద్దుల బతుకమ్మ ఉత్సవ సంబరాలు

**మేళ్లచెరువు అక్టోబర్ 10 ప్రభాతవార్త**



స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయ ప్రాంగణంలో, శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో, గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో, శ్రీనగర్ కాలనీలో, సువర్ణ కాలనీలో, ప్రియా నగర్ కాలనీలో, మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం సద్దుల బతుకమ్మ ఉత్సవ సంబరాలు అంగ రంగ వైభవంగా జరిగాయి. బతుకమ్మ తల్లికి పెరుగు అన్నం, కొబ్బరి అన్నం, నువ్వుల అన్నం, చింతపండు పులిహోర, పలు రకాల తీపి పదార్ధాలను ఆరగింపు చేసి మహిళలందరికీ పంపిణీ చేశారు. పసుపుతో చేసిన గౌరమ్మలను ప్రార్ధించి, నమస్కరించి మహిళలంతా తమ తమ పుస్తెలకు పూసుకున్నారు. పసుపుకుంకుమలతో చల్లగా దీవించాలని ప్రార్ధించుకున్నారు. తదుపరి స్థానిక చెరువుల్లో శాస్రోక్తంగా భక్తి శ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వేలాది మంది మహిళలు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు పట్ల హర్షం

**- బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు**

**ధనుంజయనాయుడు**

**నేరేడుచర్ల అక్టోబర్ 10 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు పట్ల హర్షణీయమని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాలధనుంజయనాయుడు అన్నారు. ఒకే ఆవరణలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ విద్యార్థుల కోసం అత్యాధునిక సౌకర్యాలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేయడం అభినందించతగ్గ అంశమని అంతర్జాతీయ ప్రమాణాలతో రూ.5 వేల కోట్లతో నిర్మాణం చేయడం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పనితనానికి నిదర్శమని పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ హాస్టళ్లలో విధి విధానాలపై బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాలు, ప్రధాన రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలో 56శాతం జనాభా ఉన్న బిసిలకు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకంటే అధికంగా గురుకులాలు ఉన్నాయని, ఇంటిగ్రేటెడ్ హాస్టళ్లలో విద్యార్థులకు సీట్ల కేటాయింపు ఎలా ఉంటుందో స్పష్టం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎల్లబోయిన సింహాద్రి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రావుల సత్యం, బిసి హక్కుల సాధన సమితి సభ్యుడు గుడిపాటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు కోదండ రామాలయంలో సూర్యకిరణాలు

**నేరేడుచర్ల అక్టోబర్ 10 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో గల కోదండ రామాలయంలో మూల విరాట్‌పై సూర్యకిరణాలు గురువారం ప్రసరించాయి. ఆలయ పూజారి రాఘవయ్య మాట్లాడుతూ ఈ ఆలయంలో దక్షిణాయంలో అక్టోబర్ 6 నుండి 12 వరకు సూర్యకిరణాలు పడతాయని, ఉత్తరాయణంలో సంక్రాంతి సమయంలో సూర్యకిరణాలు పడతాయని తెలిపారు. సూర్యకిరణాలు పవిత్రమైన దేవాలయాల్లో మాత్రమే పడతాయని పేర్కొన్నారు. ఆలయంలోని మూల విరాట్ శ్రీరాముడు, సీతమ్మ, లక్ష్మణుడు, ఆంజనేయస్వామి విగ్రహాలపై పడిన సూర్య కిరణాలను

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ తుంగతుర్తిలోనే ఏర్పాటు చేయాలి

తుంగతుర్తి 10 ప్రభాతవార్త

నియోజకవర్గ కేంద్రానికి మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను నియోజకవర్గానికి కేంద్ర బిందువు అయిన తుంగతుర్తిలోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం తుంగతుర్తి అభివృద్ధి సాధన సమితి ఆధ్వర్యంలో రెండవ రోజు మండల కేంద్రంలో మెయిన్ రోడ్డుపై మోకాళ్ల మీద నడుస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి అభివృద్ధి సాధన సమితి సభ్యులు తడకమళ్ల రవికుమార్, మట్టిపెల్లి వెంకట్ మాట్లాడుతూ ఈ నెల 11న తొండ తిరుమలగిరిలో నిర్వహిస్తున్న శంకుస్థాపన కార్యక్రమాన్ని బేషరతుగా నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రాంతీయుడని నమ్మి తుంగతుర్తి ప్రజలు 50 వేల ఓట్ల మెజార్టీతో మందుల సామేల్‌ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే గద్దెనెక్కినాక తుంగతుర్తి అభివృద్ధిని కాలరాస్తూ అభివృద్ధిని అడ్డుకునే విధంగా నియోజకవర్గ కేంద్రానికి మంజూరైన ప్రభుత్వ కార్యాలయాలను, పాఠశాలలను ఇతర ప్రాంతాలకు తరలిస్తూ తీరని ద్రోహం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే తన నిర్ణయాన్ని మార్చుకొని తుంగతుర్తి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో తుంగతుర్తి అభివృద్ధి సాధన సమితి సభ్యులు మట్టిపెల్లి శ్రీశైలం యాదవ్, బొంకూరి మల్లేష్, బొంకూరి మధు, కొండగడుపుల శ్రీకాంత్, కొండగడుపుల వెంకటేష్, ఉప్పుల నాగమల్లు, కాసర్ల రాజశేఖర్, తడకమళ్ల అనిల్, చింతకుంట్ల సురేష్, బొంకూరి సాయికుమార్, తడకమళ్ల మధు, బత్తుల సతీష్, ఏపూరి మహేష్, కొండ మధు, కొండగడుపుల శ్రీను, గడ్డం నితిన్, బొంకూరి బాలకృష్ణ, పోతరాజు మహేష్, బన్ని తదితరులు పాల్గొన్నారు.




## వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన మాజీ ఎంపిపి

తుంగతుర్తి 10 ప్రభాతవార్త



మండల పరిధిలోని మంచ తండా గ్రామపంచాయతీ ఆవాసం సీతారాం తండాలో తుంగతుర్తి మాజీ శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ సొంత నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను గురువారం మాజీ ఎంపిపి భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ఓడిన గెలిచిన ప్రజల మధ్య ఉండి ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడు ముందుంటాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచ తండా మాజీ సర్పంచ్ శారద మాన్సింగ్ నాయక్, గ్రామశాఖ అధ్యక్షులు లకావత్ రాములు నాయక్, గిరిజన నాయకులు భిక్షం, రవి, గణేష్, నవీన్, లింగ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# తుంగతుర్తి నియోజకవర్గంలో ఘనంగా సద్దుల బతుకమ్మ

### సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

### మండలాల్లో అంబరాన్నింటిన బతుకమ్మ సంబరాలు

తిరుమలగిరి 10 ప్రభాతవార్త

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా తెలంగాణలో బతుకమ్మ పండుగ నిలుస్తుంది. తుంగతుర్తి నియోజకవర్గంలో మండలంలోని గ్రామాలలో సద్దుల బతుకమ్మ పండగ సంబరాలు ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మహిళలు గౌరవమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో మహిళలు ఒకరికొకరు బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మహిళందరు చెరువులు కుంటల వద్ద చేరి బతుకమ్మలతో ఆడుతూ పాడుతూ సంతోషంగా ఉండాలన్నారు. బతుకమ్మ పండుగ మహిళలకు ప్రత్యేకమని ప్రకృతిలో లభించే పూలను సేకరించి అందంగా బతుకమ్మ పేర్చి పూజిస్తారని చిన్న పెద్దలందరు తొమ్మిది రోజుల పాటు పాటలు పాడుకుంటూ బతుకమ్మ ఆటలు ఆడుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకమైన బతుకమ్మ పండుగ నేడు దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను అందరికి అర్థమయ్యేలా చేస్తున్నారు. మహిళలంతా తెల్లవారుజాము నుండే తలంటూ స్నానం చేసి అన్న తమ్ముడు తెచ్చిన తంగేడు పువ్వుతో వివిధ రకాల పూలతో బతుకమ్మలను చక్కగా అలంకరించి



సాయంకాలం మహిళలంతా చెరువులు కుంటల వద్ద చేరి మొత్తం ఆటలను తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను అలరించేలా పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ సంతోషంగా గడిపారు. ఒకేసి పువ్వేసి చందమామ రెండేసి పువ్వేసి చందమామ అంటూ వివిధ రకాల పాటలతో పాడుకుంటూ చిన్ననాటి స్నేహితులను కలుసుకోని శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందంగా జరుపుకున్నారు. మండలంలో వివిధ గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్లు మహిళలు ఆడుకోవడానికి కుంటల వద్ద చెరువుల వద్ద బతుకమ్మ ఘాట్లను శుభ్రం చేశారు. తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో తిరుమలగిరి పాత గ్రామంలోని పెద్ద చెరువు వద్ద మరియు ఎక్స్ రోడ్ సమీపాన మార్కెట్ యార్డు, ఎర్రగుంట వద్ద మహిళలు బతుకమ్మ ఆటలు ఆడి పాడారు. తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు, 8వ వార్డులో బతుకమ్మ ఎత్తి బతుకమ్మ ఆటలు పాటలు పాడారు. మహిళలకు మున్సిపాలిటీ వారు డిజిటల్ లైటింగ్స్ ఏర్పాటు చేశారు.

## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

నాగార్జునసాగర్ 10 ప్రభాతవార్త



నాగార్జునసాగర్ హిల్ కాలనీ మెయిన్ బజార్ యందు ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు దుర్గాదేవిగా ముస్తాబైన అమ్మవారికి నందికొండ మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, వైస్ చైర్మెన్ ఆదాసు నాగరాణి, 9వ వార్డు కౌన్సిలర్ రామకృష్ణ(ఆర్కే) పూజలు నిర్వహించారు. అనంతరం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గురువారం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందికొండ మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమలకొండ అన్నపూర్ణ, వైస్ చైర్మెన్ ఆదాసు నాగరాణి, 9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ (ఆర్కే) నాగార్జునసాగర్ టౌన్ ఇన్స్‌పెక్టర్ సంపత్‌గౌడ్ పాల్గొని మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ భక్తులు, దేవి మాత మాలదారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారని ఫ్రెండ్స్ యూత్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదాసు విక్రమ్, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పత్తి రాంబాబు, నీల సత్యనారాయణ, మీరవాలి వెంకటేశ్వర్లు, సర్వారెడ్డి, షేక్ ఖాసీం, తేజ, శివ, పృధ్వి, ప్రవీణ్, షేక్ నాగూరు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపనకు ప్రజలు భారీగా తరలిరావాలి

తిరుమలగిరి 10 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తుంగతుర్తి నియోజకవర్గానికి మంజూరు కావడం హర్షణీయమని ఇది ఈ ప్రాంత ప్రజలు మందుల సామేల్‌కు రుణపడి ఉంటారని తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.నరేష్ అన్నారు. గురువారం నాడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మంచి కార్యక్రమానికి నేడు 10 గంటలకు తొండ గ్రామంలో శంకుస్థాపన కార్యక్రమం జరగబోతుందని దీనికి ముఖ్య అతిథిగా తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్



అధికార ప్రతినిధి పిఏసిఎస్ చైర్మెన్ పాలెపు చంద్రశేఖర్, సంకేపల్లి కొండల్‌రెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు అంబేద్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్, జమ్మిలాల్, జితేందర్, ఖలీల్, బత్తుల శ్రీను, యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన

తిరుమలగిరి 10 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో శుక్రవారం న



ాడు ఇంటిగ్రేటెడ్ పాఠశాల ని ర్మాణానికి శంకుస్థాపన చేయ నున్నారు. గురువారం నాడు అధి కా రులు స్థలాన్ని పరి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 19 ఎకరాలలో గురుకుల పాఠశాల కోసం స్థానిక శాసన సభ్యులు మందుల సామెల్ భూమి పూజ చేయనున్నారని వారు తెలిపారు. ఈ పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ దివ్యాంగులు, ఈబిసి గురుకులాలను నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ సీతారామయ్య, డిప్యూటీ ఈఈ పద్మావతి, ఏఈ యుగంధర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, శాతవాహనరావు, సుంకరి జనార్ధన్ పాల్గొన్నారు.

## మానసిక రుగ్మత చికిత్సద్వారా నయం చేయవచ్చు

### మానసిక వైద్యురాలు డాక్టర్ స్రవంతి

పెన్‌పహాడ్,10అక్టోబర్,ప్రభాతవార్త:

మానసిక రుగ్మతను చికిత్సద్వారా నయం చేయవచ్చని సూర్యాపేట మానసిక వైద్యనిపుణురాలు డాక్టర్ స్రవంతి అన్నారు.ప్రపంచ మానసిక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం మానసిక వ్యాధులపై అవగాహన కల్పించి మాట్లాడారు.మానసిక వ్యాధి అనేది పెద్ద జబ్బు కాదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చికిత్సద్వారా నయం చేయవచ్చని ఆమె తెలిపారు.మానసిక రోగులకు అందించే అవగాహనే సగం వ్యాధిని తగ్గిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా.స్రవంతి,ఏహెచ్ఈవో చంద్రశేఖర్ రాజు, సిబ్బంది జానకమ్మ,రాజు, చంద్రలీల,సుజాత, దుర్గాభవాని, నాగలక్ష్మి,ఆశాలు,తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబానికి బియ్యం సహాయం

రాజాపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త :

ఇటీవల అకాల మరణం చెందిన మాలోత్ తార్య నాయక్ కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించి గురువారం 50 కిలోల బియ్యం డిసిసి ఎస్టీ సెల్ చైర్మన్ రాంజీనాయక్ చౌహాన్ అందజేశారు. ఈ సందర్భంగా రాంజీ నాయక్ చౌహాన్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను స్ఫూర్తిగా తీసుకొని పేదలను, అవసరాలు ఉన్న వారిని ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో లాచ్చ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రమేష్ నాయక్, చందు, ఎన్.ఎస్.యు.ఐ జిల్లా కార్యదర్శి రవీందర్ చౌహాన్, మాజీ వార్డు మెంబర్ హిరాలాల్, శ్రీకాంత్ నాయక్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

### -ఎస్సై పాండు

మోటకొండూర్ ప్రభాతవార్త:



మోటకొండూర్ మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో దసరా పండుగ సందర్భంగా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై పాండు అన్నారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ.. మండలంలో శనివారం జరగబోయే దసరా పండుగ వేడుకలలో ఎలాంటి ఆవాంచనీయ సం ఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువకులు గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకకు దూరంగా ఉండాలని, మండలంలో ఎక్కడైన గుర్తు తెలియని వ్యక్తులు, అనుమానస్పదంగా తిరుగుతున్నట్లైతే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. మండల ప్రజలకు దసరా పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.

## డిప్యూటీ తహసిల్దార్‌గా జయలక్ష్మి

మోటకొండూర్ ప్రభాతవార్త:



మోటకొండూర్ మండల డిప్యూటీ తహసిల్దార్‌గా వేములపల్లి జయలక్ష్మి గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన డిప్యూటీ తహసిల్దార్ సురేష్ కుమార్ కలెక్టరేట్‌కు బదిలీ అయ్యారు.

## మండల కేంద్రంలో ఘనంగా వమ చండి యాగం

మోటకొండూర్ ప్రభాతవార్త:



మోటకొండూర్ మండల కేంద్రంలో హనుమాన్ దేవస్థానం వద్ద హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి నవరాత్రోత్సవంలో భాగంగా గురువారం మహా చండీయాగాన్ని ఘనంగా నిర్వహించారు. అశేష భక్తజన మధ్య యాగాన్ని వేద బ్రాహ్మణ పురోహితుల మంత్రాలతో నిర్వహించారు. ఈ చండీయాగంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత, బాల్ద పాండు, భూమండ్ల సత్యనారాయణ, బుగ్గ కుమార్, మరుమాములా సదాశివుడు, బుగ్గ దానయ్య, మాలధారణ భక్తులు, హనుమాన్ యూత్ సభ్యులు, గ్రామ ప్రముఖులు, గ్రామ ప్రజలు, మహా చండీయాగంలో పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు

తుర్కపల్లి ప్రభాతవార్త:

40 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై తక్యుద్దీన్ తెలిపారు. గురువారం ఆయన వివరాలు తెలుపుతూ.. ములకలపల్లి గ్రామ శివారులో టాటా ఏసీ వాహనంలో 40 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం తెలవడంతో వాహనాన్ని ఆపి తనిఖీ చచేయగా మహేష్ అనే వ్యకనఇత ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్టు తెలిపారు. బియ్యాన్ని పట్టుకొని ఇద్దరి పంజుల సమక్షంలో పంచినామా చేసి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.




## పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తుల అరెస్టు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

పట్టణ పరిధిలోని ఎల్లమ్మ గుడి వద్ద ఉన్న ఫంక్షన్ హాళ్లలో గురువారం రూరల్ పోలీసులు పర్యటించారు. అదే క్రమంలో మల్లికార్జున మినీ ఫంక్షన్ హాల్‌లో 6 గురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా రెడ్ హ్యాండెడ్‌గా చూసి వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వారి పేర్లు పాండు, మల్లేశ్, ప్రశాంత్, వెంకటేష్, లక్ష్మణ్ నర్సింగరావ్‌గా తెలపగా వారి వద్ద నుండి రూ.23,610, 2 సెట్ల పేక ముక్కలు, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనపర్చుకొని కేసు నమోదు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించినట్లు రూరల్ ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

మండలంలో గురువారం సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక వీర్లచెరువు వద్ద మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మలను అలంకరించారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

## దుర్గాదేవీగా అమ్మవారి దర్శనం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామివారి ఆలయానికి అనుబంధ ఆలయమైన శ్రీ పర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజు దుర్గాదేవీ అలంకారంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. ప్రాతఃకాల పూజ అర్చనలు పారాయణములు, గాయత్రీ జపములు, లలిత సహస్రనామార్చన, దుర్గాష్టమి పురస్కరించుకొని విశేషంగా చండీ హవనం జరిపించి, మధ్యాహ్న పూజ నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. సాయంకాలం శ్రీదేవీ నవావరణ పూజ సహస్రనామార్చన నీరాజనం మంత్రపుష్పములు, దుర్గా స్వరూప సువాసినీ పూజ ఆలయ అర్చకులు చేసి అనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు.

## మహిళలకు చీరలను పంపిణీ చేసిన చాలా భాస్కర్ రెడ్డి

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం కోనాపురం గ్రామంలోని బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి సొంత నిధులతో చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని ఆడపడుచులు అందరూ బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని తెలిపారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన రాజు గౌడ్

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన అంగడి ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఆమె కుటుంబాన్ని డొంకెన రాజు గౌడ్ పరామర్శించి ఆర్థిక సహాయము, 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, రాజు, వేణు, వంశీ, బషీర్, దుర్గ, మణి, కృష్ణ, నితిన్, కార్తీక్, ప్రవీణ్, భాను, వంశీ, మని, శివ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త



పట్టణ కేంద్రంలోని 13వ వార్డులో నెలకొల్పిన కనకదుర్గ అమ్మవారి సన్నిధిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు ఆర్థికంగా సహాయ సహకారాలనను అదించిన రేగట్టె నవీన్ రెడ్డి అమ్మవారి సన్నిధిలో దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల నిర్వహణకు సహకారాలను అందించిన నవీన్ రెడ్డిని కమిటి సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కమిటి సభ్యులు అమరవాది రాములు, మట్టిపల్లి శ్రీనివాస్ , దోసపాటి ప్రసాద్, రఘు, రాధారపు భిక్షపతి విజయలక్ష్మి, రచాకొండ నర్సింహ్మా చారి మరియు కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

నార్కట్‌పల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త



కోరిన వారి కొంగుబంగారంగా కోరికలు తీర్చు చల్లని తల్లి కనకదుర్గ అమ్మవారి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను మండలంలో ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో హర్షణీయమని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించుకోవాలని నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు. గురువారం స్థానిక దసరాగుడి వద్ద అమ్మవారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల నిర్వహణకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వడ్డె భూపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మేడి శ్రీను, మేడి నవీన్, ఇడుకుళ్ళ సంపత్, జిల్లా చిన్నా, పుల్లెంల ప్రసాద్, కమిటి సభ్యులు వడ్డెపల్లి నాగరాజు, లింగాల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన బత్తుల ఉషయ్య

నార్కట్‌పల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త



మండలంలోని షాపల్లి గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బతుత్ల ఉషయ్య అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు వారికి శాలువాలతో సన్మానం చేశారు, తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో వడ్డె భూపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మేడి శ్రీను, మాజి సర్పంచ సిద్దగోని స్వామి గౌడ్, కమిటి సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## అన్నిదానాల కన్నా అన్నదానం మిన్న

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త** నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి ఆలయం పరిసరాలలో స్థానిక యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతి రోజు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ ్యక్షుడు బత్తుల ఉషయ్య పాల్గొని ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహంఇచిన అనంతరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని ఇటువంటి కార్యక్రమానికి సహకరించిన దాతలకు, నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు. అనంతరం కమిటి సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వడ్డె భూపాల రెడ్డి, వడ్డెగోని నర్సింహ్మా, కొప్పు శ్రవణ్, దూదిమెట్ల సత్తయ్య, పుల్లెంల అచ్చాలు గౌడ్, వడ్డెగోని రామలింగం, సామ కొండల్ రెడ్డి, పుల్లెంల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేటలో సద్దుల బతుకమ్మ సంబరాలు

*రాజాపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త :*



రాజాపేట మండలంలో సద్దుల బతుకమ్మ సంబరాలు అన్ని గ్రామాలలో ఘనంగా జరిగాయి. గురువారం ఉదయం నుండి వేడుకలు ప్రారంభమయ్యాయి. వివిధ రకాల పూలను సేకరించి పోటీ పడుతూ బతుకమ్మలను అందంగా పెద్దగా ఏర్పాటు చేశారు. బతుకమ్మలను ప్రధాన కూడళ్ళలో, దేవాలయాల వద్ద ప్రత్యేక స్థలాలలో ఏర్పాటు చేసి సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. పండుగ సందర్భంగా బందువులు, ఆప్తులు వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న స్థానికులు గ్రామాలకు వచ్చి పండుగలో పాల్గొన్నారు. కొత్త బట్టలు ధరించి బతుకమ్మ పాటలు పాడుతూ చుట్టూ తిరుగుతూ ఉత్సహంగా పండుగ జరుపుకున్నారు. అనంతరం సమీప కాలువలు, చెరువులలో బతుకమ్మలను నిమజ్జనం చేసి ప్రసాద వితరణ చేశారు. పండుగ సందర్భంగా గ్రామ పంచాయతీ వారు తగు ఏర్పాట్లు చేశారు.

# ప్రభుత్వ అనుమతులు లేకుండా డీజిల్ బంకు నిర్వహణ

## -రెవెన్యూ అధికారులను సైతం దబాయిస్తున్న యాజమాన్యం

## -మంత్రి ఇలాకాలో డీజిల్ దందాని నియంత్రించని సివిల్ సప్లై అధికారులు

*కోదాడ ప్రభాతవార్త:*



కన్స్యూమర్ లైసెన్స్ పేరిట జరుగుతున్న డీజిల్ దందాను అరికట్టడంలో సివిల్ సప్లై అధికారులు విఫలం కావటం పట్టణంలో చర్చానియాంశంగా మారింది. హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గాలతో అనుబంధమున్న సివిల్ సప్లై మంత్రిగా ఉన్న ఉత్తంకుమార్ రెడ్డి ఇలాకలో ఎలాంటి అనుమతులు లేకుండా డీజిల్ బంక్ నిర్వహించడం, డీజిల్ బంకును తనిఖీ చేయడానికి వచ్చిన అధికారులతో యాజమాన్యం వాగ్వివాదానికి దిగటం పట్టణంలో చర్చానీయంశంగా మారింది. వివరాల్లోకెళ్తే కోదాడ పట్టణ పరిధిలోని గుడిబండ రోడ్డులో అరుణాచల ఎంటర్ప్రైజెస్ పేరుతో గత రెండు మాసముల నుండి డీజిల్ బంకుని నిర్వహిస్తున్నారు. ఇట్టి డీజిల్ బంకుకు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేవు. కేవలం సంబంధిత జిల్లా అధికారులు జారీ చేసిన ఎన్ఓసీ మాత్రమే ఉంది. ఎన్ఓసీ ద్వారా సివిల్ సప్లై అధికారులకు మామూలు ముట్టజెప్పి బంకుని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఒక వ్యక్తిగాని ఒక సంస్థ గాని తమకు సొంతంగా ట్రాన్స్పోర్ట్ ఉన్నట్లయితే వారికి కన్స్యూమర్ లైసెన్స్ పేరిట డీజిల్ బంకును ఏర్పాటు చేసి, ప్రభుత్వానికి ఎలాంటి పన్నులు చెల్లించకుండా వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక లీటర్ డీజిల్కు 27 శాతం అనగా 19.80 పైసలు 1 లీటర్కు ప్రభుత్వానికి వ్యాట్ చార్జీలు చెల్లించాల్సి ఉంది. కాగా ఇట్టి బంకు ద్వారా ఎలాంటి ప్రభుత్వ వ్యాట్ చెల్లించకుండా అరుణాచల ఎంటర్ప్రైజెస్ పేరుతో బంకు ప్రాంగణంలో రామ్ లాల్ లాజిస్టిక్, శ్రీహరి ట్రాన్స పోర్ట్, స్వర స్వామి ట్రాన్స పోర్ట్ పేర్లతో వందల సంఖ్యలో లారీలకు డీజిల్ అమ్ముతూ ప్రభుత్వానికి వ్యాట్ టాక్స్ ఎగవేస్తున్నారు. విషయం తెలుసుకున్న సివిల్ సప్లై అధికారులు ఏఎస్ఓ వెంకటరెడ్డి, డిటిసిఎస్లు రామ్రెడ్డి, రాజశేఖర్లు గురువారం సంబంధిత బంకును తనిఖీ చేయడానికి రాగా యాజమాన్యం వారు వారితో వాగ్ వివాదానికి దిగి తమకు ప్రభుత్వం అనుమతులు అన్నీ ఉన్నాయి. అంటూ వారితో వాగ్వివాదానికి దిగటంతో పాటు మీరు చేయగలిగింది చేసుకోండి అంటూ అధికారులను బెదిరించడం గమనార్హం. ఆ విధంగా బెదిరింపులకు గురి చేసినప్పటికీ సివిల్ సప్లై అధికారులు కిమ్మనకపోవడం పలు




అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక బంకు నిర్వహించడానికి ఎన్ఓసితో పాటు ఫైర్ సేఫ్టీ, ఎక్స్ ప్లోజ్వ్ సర్టిఫికెట్, బి ఫామ్ తప్పనిసరిగా ఉండాలనే నిబంధన ఉన్నప్పటికీ సదరు బంక్ యజమానులు ఎలాంటి అనుమతులు లేకుండా డీజిల్ అమ్మకాలు నిర్వహించడం విశేషం. ఇట్టి బంకు నుండి వందల సంఖ్యలో లారీలకు సాధారణ డీజిల్ రేట్ కంటే రూ.20 తక్కువ అమ్ముతూ వ్యాపారాన్ని కొనసాగించడంతో ఇట్టి బంకులో డీజిల్కు బదులు బయో డీజిల్ వాడుతున్నట్లు కొందరు లారీ ఓనర్లు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం కోదాడ మార్కెట్లో ఒక లీటరు డీజిల్ ధర 95.33 ఉండగా దీనిలో నుండి 27 శాతం అనగా 19.80 పైసలు ప్రభుత్వానికి వ్యాట్ చార్జీలు చెల్లించాల్సి ఉంది. కాగా ఇట్ట బంక్ నుండి సాధారణ రేటు కంటే రూ.20 తక్కువ ధరకు ఒక లీటర్ డిజిల్ అమ్మటం చర్చనీయంశంగా మారింది. విషయం తెలుసుకున్న అధికారులు తనిఖీలు చేసి ఇట్టి బంకుకు ఎలాంటి పర్మిషన్ లేదని, ఏఎస్ఓ వెంకట్ రెడ్డి నోటీజులు జారీ చేసి బంకుని సీజ్ చేసారు. సాక్షాత్తు సివిల్ సప్లై మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ఇలాకలో డీజిల్ దందా జరగడం, సివిల్ సప్లై అధికారులు మామూల్ల మత్తులో మునిగి డీజిల్ అమ్మకాలకు అనధికార పర్మిషన్ ఇవ్వడంపై ఉన్నతాధికారులు స్పందించి జిల్లాలోని కన్స్యూమర్ లైసెన్స్ ఉన్న డీజిల్ బంకులపై తనిఖీలు నిర్వహించ ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. ఐఓసీ, హెచ్పీ, బీపీసీ రిటైర్ బంకులపై సంబంధిత కంపెనీల అధికారుల పర్యవేక్షణ నిరంతరంగా కొనసాగుతుంటుంది. కాగా కన్స్యూమర్ బంకులపై మాత్రం రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులకు మాత్రమే పర్యవేక్షణ అధికారము ఉంటుంది. ఈ నేపథ్యంలో జిల్లాలో కన్స్యూమర్ బంకులు ఎన్ని ఉన్నాయో సదరు సివిల్ సప్లై అధికారులకే తెలియకపోవడం విచారకం. హుజూర్నగర్ నియోజకవర్గంలో మేళ్లచెరువు పరిసర ప్రాంతాలలో ఎలాంటి అనుమతి లేకుండా ఒక కన్స్యూమర్ బంక్ ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా సదరు అధికారులు కన్స్యూమర్ బంకుల ఏర్పాటు నిర్వహణలపై దృష్టి పెట్టినట్లయితే డీజిల్ దందాను కట్టడి చేయడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా చూసినట్లు అవుతుంది అని పలువురు అభిప్రాయపడుతున్నారు. డీజిల్ అక్రమ దందా వల్ల కోట్లాది రూపాయలు పెట్టుబడి పెట్టి అన్ని ప్రభుత్వా అనుమతులతో నిర్వహించబడుతున్న రిటైల్ బంక్ యజమానులు నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్వాలిటీపై నియంత్రణలేని కారణంగా లారీ ఇంజన్లు చేడిపోయి తాము నష్టపోయే అవకాశం ఉంటుందని లారీ యజమానులు వాపోతున్నారు. దీంతో కాలుష్య నియంత్రణలో మార్పులు చోటు చేసుకుంటున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# పేదింట మెరిసిన విద్యాకుసుమం

*ఆలేరు ప్రభాతవార్త:*

ఆలేరు మండల కేంద్రం కొలనుపాక గ్రామానికి చెందిన దుద్దెడ పరుశరాములు ప్రభుత్వ ఉద్యోగం సాధించి సూపర్తిగా నిలిచాడు. కొలనుపాక గ్రామంలోని లక్ష్మయ్య లక్షిమ దంపతులకు రెండో కుమారుడు డీఎస్సీ ఫలితాలో ఉత్తీర్ణత సాధించి ప్రభుత్వ కొలువుకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా తన చిన్న తనం నుండి పేదరికాన్ని జయిస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ కష్టే ఫలిగా ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగు విభాగంలో పరిశోధనలు కొనసాగిస్తూనే తెలుగు అధ్యాపకుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారి మిత్రులు అయిన దూసరి రాఘవేంద్ర, జ్యోతుల మహేష్ సంతోషాన్ని వ్యక్తం చేశారు.



# తెలంగాణ సంస్కృతికి నిలువెత్తు సాక్ష్యం మన బతుకమ్మ పండుగ

*మోటకొండూర్ ప్రభాతవార్త:*



మోటకొండూర్ తెలంగాణ సంస్కృతికి మన బతుకమ్మ పండుగ నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోంది. గురువారం సద్దుల బతుకమ్మను పండుగను మండల కేంద్రంలో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. ఎంగిలి పూలు పేరుతో ఎంగిలి కాని, వాడని పూలతో పేర్చిన బతుకమ్మ దుర్గాష్టమి సద్దుల బతుకమ్మతో ముగిసింది. ప్రకృతిలో లభించే ప్రతి పూవును ఏరికోరి నేర్పుతో, పోటీతత్వంతో వివిధ రూపాల్లో బతుకమ్మలను తయారు చేడయం ఒక ఎత్తు అయితే, వాటిని గృహాలు, వీధులు, ఆలయాల్లో నిల్పి చుట్టూ తిరుగుతూ మహిళలు పాడే పాటలు వినసొంపుగా ఉంటాయి. గుమ్మడి పూలలోని పసుపు వర్ణపు దుద్దును గౌరీ దేవిగా భావించి అందులో పసుపు గౌరమ్మను నిల్పి సుందరంగా ముస్తాబు చేసిన బతుకమ్మ చుట్టూ వయోబేధం లేకుండా మహిళలు, యువతులు బతుకమ్మ ఆట ఆడుతారు. ప్రకృతి, జీవం మధ్య గల సంబంధాన్ని తెలపడంలో భాగంగా బతుకమ్మలను నిమజ్జనం చేసి పసుపు గౌరిని అలంకరించుకొని పరస్పరం వాయినాలు పంచుకుంటారు. గోధుమలు, పెసళ్ళు, బియ్యం, చక్కర, బెల్లం, మినుములు తదితర ధాన్యాలతో తయారు చేసిన సత్తు( పిండి వంటలను) ప్రసాదంగా స్వీకరిస్తారు. ఆత్మీయతానురాగాలు, ఆనందోత్సాహాలకు ప్రతీకగా మరపురాని మధుర మనోజ్ఞ పర్వదినంగా తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబంగా ఈ పండుగ ప్రశాంతంగా జరుపుకున్నారు. అందులో భాగంగా మండల కేంద్రంలోని రాజీవ్ నగర్లో బతుకమ్మ వేడుకలను ఆటలు ఆడి పాటలు పాడి కోలాటాలతో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.

# మానసిక ఒత్తిడికి గురై జీవిత లక్ష్యాలను కోల్పోవద్దు

## -విద్యార్థి నుండి పెద్దవారి వరకు మానసిక ప్రశాంతతకు సాధన చేయాలి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో గురువారం కోర్టు ఆవరణలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు ఏ.జయరాజు, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి ఇంచార్జి కార్యదర్శి వి.మాధవిలత, జిల్లా మానసిక ఆరోగ్య వైద్య అధికారి డాక్టర్ ప్రీతి స్వరూప్, డిప్యూటీ డిఎంహెచ్ఓ శిల్పినిలు మాట్లాడుతూ.. తాము నిర్వహించే పనులను ఇష్టముతో, బాధ్యతతో, పూర్తి అవగాహనతో నిర్వహిస్తే మానసిక ఒత్తిడి ఉండదని, చేసే పనిలో నిబద్ధత కొరవడినా అధికంగా ఉహించుకొని భయానికి గురైతే అనారోగ్యముతో జీవితములో చాలా కోల్పోవాల్సి వస్తుందని, నేటి పరిస్థితులలో విద్యార్థి నుండి పెద్దవారి దాకా మానసిక ఒత్తిడికి గురై ప్రాణాలు తీసుకునే దాకా వస్తుందని, ఈ ప్రమాదాన్ని అరికట్టాలంటే ప్రతి ఒక్కరు మానసిక ప్రశాంత సాధన చేయాలని తెలిపారు. ఉచిత వైద్య సహాయం, కౌన్సిలింగ్కు టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.కవిత, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బి.హరినాధ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ రెడ్డి, లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ జైపాల్, శంకర్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.